NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

APTEL/2009/31957 తెలుగు దినపత్రిక

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, బుధవారం 11-09-2024 సంపుటి : 15 సంచిక : 80, పేజీలు 12 వెల : 4/-



3 లో..

ఐడీబీఐ బ్యాంక్ 111వ శాఖలకు విస్తరణ



3 లో..

స్పైస్‌జెట్ సమస్య పరిశీలిస్తున్నాం

# యంగెస్ట్ స్టేట్ మాదే.. భవిష్యత్ మాదే: రేవంత్ రెడ్డి




హైదరాబాద్ : నీలగిరి వార్త ప్రతినిధి

దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్ అని.. తమ రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలుస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాభవన్ లో 16వ ఆర్థిక సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని చెప్పారు. దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని చెప్పారు.

## భారీ రుణభారం తెలంగాణకు సవాళ్లు

భారీ రుణ భారం తెలంగాణకు సవాల్‌గా మారిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుందని చెప్పారు. ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్-బడ్జెట్ రుణాలు ఉన్నాయన్నారు. గత పదేళ్లలో మౌలిక ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకుందని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని తిరిగి చెల్లించడానికే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, రుణాలు, వడ్డీ చెల్లింపులు సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించేందుకు తమకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

## రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలి

రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వండి.. లేదా తమకు అదనపు ఆర్థిక సహాయాన్ని అందించాలని సీఎం కోరారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41% నుంచి 50%కి పెంచాలన్నారు. అన్ని రాష్ట్రాల తరపున ఈ డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నామని, ఈ డిమాండ్ ను నెరవేర్చితే.. దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ గా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ ఎంచుకున్న లక్ష్య సాధనకు తాము సంపూర్ణంగా సహకారిస్తామని అన్నారు. తెలంగాణను ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని తెలిపారు. దేశాన్ని ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో తమ వంతు బాధ్యతను నేరవేరుస్తామన్నారు.

ఫిస్కల్ ఫెడరలిజాన్ని బలోపేతం చేయడంలో మీ మద్దతు కోరుతున్నా మన్నారు. తెలంగాణ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు మీ సిఫారసులు ఉపయోగపడతాయని నమ్ముతున్నామన్నారు. ..

# ఆ గ్రామంలో ఒక్కరికీ రుణ మాఫీ కాలా

- ఇదేక్కడి అన్యాయం: కెటిఆర్
- పావు వంతు రుణ మాఫీ చేసి.. వంద శాతం అయినట్లు ఫోజులు
- ముందు పెంట్లపల్లి రైతుల గోడు తీర్చండి..

పేజీ 2లో





# ఉప్పల్ రైల్వే స్టేషన్‌ను అప్ గ్రేడ్ చేయండి

## రైల్వే మంత్రికి బండి లేఖ

కరీంనగర్-హసన్‌పర్తి కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టు పూర్తి నివేదిక (డీపీఆర్) సిద్ధమైనందున నిర్మాణ పనులకు అనుమతి ఇవ్వాలని కేంద్ర మంత్రి బండి సంజయ్..రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. ఈ మేరకు ఢిల్లీలో రైల్వే మంత్రిని కలిసి బండి సంజయ్ లేఖ ఇచ్చారు.

వార్త 2లో

# హైడ్రా కూల్చివేతలను అడ్డుకున్న ముగ్గురిపై కేసు నమోదు



హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

రాజధాని నగరమైన హైదరాబాద్ లో చెరువుల ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న నిర్మాణాల కూల్చివేతలను తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంగతి తెలిసిందే. హైడ్రా పేరుతో ఈ కూల్చివేతలను ప్రభుత్వం చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా గత ఆదివారం మాదాపూర్ లోని సున్నంచెరువులోని అక్రమ కట్టడాల కూల్చివేతను హైడ్రా చేపట్టింది. అయితే ఈ కూల్చివేతలను స్థానికులు అడ్డుకున్నారు. పలువురు పెట్రోలు పోసుకుని ఆత్మహత్యకు యత్నించారు. దీంతో తమ విధులకు ఆటంకాలు కలిగించిన వారిపై హైడ్రా సిబ్బంది మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో వెంకటేశ్, లక్ష్మీ, సురేశ్ అనే ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# డీఎస్సీ అభ్యర్థులకు ఏపీ సర్కార్ శుభవార్త..

ఆంధ్రప్రదేశ్ నీలగిరి వార్త ప్రతినిధి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం డీఎస్సీ రాసే గిరిజన అభ్యర్థులకు శుభవార్త చెప్పింది. రాష్ట్రంలోని గిరిజన అభ్యర్థులకు ఉచితంగా డీఎస్సీ శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. దీనిలో భాగంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆరు ఐటీడీఏల్లో కోచింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసే యోచనలో ఉంది. ఒక్కో సెంటర్‌లో 150 మంది చొప్పున, మూడు నెలల పాటు శిక్షణ ఉంటుంది. దీని కోసం ఒక్కో అభ్యర్థికి ప్రభుత్వం పాతికవేల రూపాయలు వెచ్చించనుంది. ఇక 16,347 పోస్టులతో ఏపీ సర్కార్ భారీ డీఎస్సీని ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో వర్షాల బీభత్సం కారణంగా ఈ ఉచిత శిక్షణ తాలూకు తేదీలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించలేదు. త్వరలోనే దీనిపై ప్రకటన వచ్చే అవకాశం ఉందని అధికారిక వర్గాల సమాచారం.

# నేను ఎవరికీ వత్తాసు పలకను.... దేశం కోసమే మాట్లాడతా

వికారాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

ప్రతి కార్యకర్తను గుర్తించి గౌరవించే పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమే అని ఆ పార్టీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో బీజేపీ సభ్యత్వం నమోదు కార్యక్రమానికి ఎంపీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పూర్తి ప్రజాస్వామ్య బద్ధంగా పార్టీ ఎన్నికలు నిర్వహిస్తున్న ఏకైక పార్టీ కూడా బీజేపీ నే అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో రానున్న రోజుల్లో అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్న పార్టీ బీజేపీ అని అన్నారు.





# సకలజనుల సర్వే రిపోర్ట్‌ను కేసీఆర్ వెంటనే బయట పెట్టాలి: వీహెచ్

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

కేసీఆర్ ప్రభుత్వం సకలజనుల సర్వే చేసింది..కానీ ఇప్పటి వరకు ఆ రిపోర్ట్ ఎందుకు బయట పెట్టలేదని మాజీ ఎంపీ వి.హనుమంతరావు ప్రశ్నించారు. సకలజనుల రిపోర్ట్ ఎక్కడకి పోయిందని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌లను నిలదీశారు. ఈరోజు(మంగళవారం) గాంధీభవన్‌లో వి.హనుమంతరావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వి.హనుమంతరావు మాట్లాడుతూ... బీసీ కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని వి.హనుమంతరావు కోరారు. నెలల లోపుల కులగణన రిపోర్ట్ ఇవ్వాలని సుప్రీం కోర్టు చెప్పిందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన బిల్లుని తెలంగాణ అసెంబ్లీలో పెట్టారని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పాదయాత్ర చేసి.. బీసీ కులగణన చేయాలని చెప్పారని వి.హనుమంతరావు అన్నారు. సకలజనుల రిపోర్ట్‌ని కేసీఆర్ తెలంగాణ ఛీఫ్ సెక్రటరీకి ఇవ్వాలని వి.హనుమంతరావు డిమాండ్ చేశారు. సకలజనుల రిపోర్ట్ ఇస్తే బీసీ కులగణనకి ఊయోగపడుతుందని అన్నారు. బీసీ కమిషన్ కూడా రాష్ట్రానికి వచ్చిందని తెలిపారు.

# క్లీనర్, గ్రీనర్ మొబిలిటీపై ఫోకస్ : ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: నీలగిరి వార్త ప్రతినిధి

స్వచ్ఛమైన, పర్యావరణహిత వాహనాలపై ఆటోమేకర్లు దృష్టిసారించాలని ప్రధాని నరేంద్ర మోదీ కోరారు. భారత ఆటోమొబైల్ మ్యాన్యుఫ్యాక్చర్ సొసైటీ 64వ వార్షిక సదస్సులో ప్రధాని తన సందేశంలో కీలక అంశాలు ప్రస్తావించారు. భారత ఆటోమొబైల్ రంగం ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపు ఇచ్చారు. ఈ రంగం అధిక ఆర్థిక వృద్ధికి ఊతం, ఉత్తేజం కల్పించాలని కోరారు. క్లీనర్, గ్రీనర్ మొబిలిటీ దిశగా ఆటోమొబైల్ రంగం దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ఇక ఈ సదస్సులో కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడుతూ దేశాన్ని ఐదు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందించాలనే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఆటోమొబైల్ పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ దిశగా ప్రయత్నాలు సాగితే ప్రపంచంలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని చెప్పారు. ప్రపంచంలోనే మేటి ఆటో మ్యాన్యుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీగా మనం ఎదగాలని కోరారు. 2070 నాటికి కార్బన్ రహిత మొబిలిటీకి చేరుకోవాలనే లక్ష్యం సాకారం కావాలంటే ఆటోమొబైల్ రంగంలో వినూత్న ప్రక్రియలను ప్రవేశపెట్టడం కీలకమని చెప్పారు. కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి హెచ్‌డీ కుమారస్వామి మాట్లాడుతూ మేకిన్ ఇండియా వంటి కార్యక్రమాలతో మనం ఎలక్ట్రిక్ మొబిలిటీ వైపు మళ్లుతున్నామని, వృద్ధికి ఇది కీలకమని అన్నారు.



# ఉప్పల్ రైల్వే స్టేషన్‌ను అప్ గ్రేడ్ చేయండి

## రైల్వే మంత్రికి బండి లేఖ

**న్యూఢిల్లీ: నీలగిరి వార్త ప్రతినిధి**

కరీంనగర్-హసన్‌పర్తి కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టు పూర్తి నివేదిక (డీపీఆర్) సిద్ధమైనందున నిర్మాణ పనులకు అనుమతి ఇవ్వాలని కేంద్ర మంత్రి బండి సంజయ్..రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. ఈ మేరకు ఢిల్లీలో రైల్వే మంత్రిని కలిసి బండి సంజయ్ లేఖ ఇచ్చారు. ఈ సందర్భంగా బండి సంజయ్ లేఖలో..కరీంనగర్ నుండి హసన్‌పర్తి వరకు 61.8 కి.మీల మేరకు నిర్మించే కొత్త రైల్వే లైన్‌కు రూ.1415 కోట్లు వ్యయం అవుతుంది. ఈ మేరకు డీపీఆర్ కూడా సిద్ధమైందని తెలిపారు.రైల్వే బోర్డులో ఈ అంశం పెండింగ్‌లో ఉందని, తక్షణమే ఆమోదం తెలపాలని కోరారు. కొత్త రైల్వే లైన్ నిర్మాణం పూర్తయితే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, కరీంనగర్-వరంగల్ మధ్య వాణిజ్య కనెక్టివిటీ పెరిగి ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు.దీంతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ రైల్వే స్టేషన్‌ను అప్ గ్రేడ్ చేయాలని, జమ్మికుంట స్టేషన్ వద్ద దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ రైలు ఆగేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ మరో లేఖ అందజేశారు. ఉప్పల్ స్టేషన్ అప్ గ్రేడ్‌లో భాగంగా ప్లాట్ ఫాం, రైల్వే స్టేషన్ భవనాన్ని ఆధునీకరించాలని, కొత్త రైల్వే సేవలను ప్రవేశపెట్టాలని కోరారు.ప్రయాణీకుల రాకపోకలకు సంబంధించిన సౌకర్యాలను మెరుగుపర్చాలని, పార్కింగ్‌ను విస్తరించాలన్నారు. అలాగే, సోలార్ ప్యానల్స్‌ను కూడా అమర్చాలని, టిక్కెట్ కౌంటర్, లగేజీ నిర్వహణ వ్యవస్థను మెరుగుపర్చాలని లేఖలో పేర్కొన్నారు. ప్రజలకు ఎంతో మేలు కలిగించే ఉప్పల్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు సంబంధించి నిధులను వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఆ గ్రామంలో ఒక్కరికీ రుణ మాఫీ కాలా

## ఇదేక్కడి అన్యాయం: కెటిఆర్

## పావు వంతు రుణ మాఫీ చేసి.. వంద శాతం అయినట్లు ఫోజులు

## ముందు పెంట్లపల్లి రైతుల గోడు తీర్చండి..

**నాగర్‌కర్నూల్ నీలగిరి వార్త ప్రతినిధి**

నాగర్‌కర్నూల్ జిల్లాలోని పెంట్లవల్లి గ్రామంలోని 499 మంది రైతుల్లో ఒక్కరంటే ఒక్కరికీ రుణమాఫీ కాకపోవడం పచ్చి మోసం కాకపోతే మరేంటని ప్రశ్నించారు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్%ౌ% డిసెంబర్ నుంచి ఆగస్టు 15 దాకా డెడ్‌లైన్లు పెట్టిన సీఎం నేటికీ వీరికి రుణమాఫీ ఎందుకు కాలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన్ ఎక్స్ లో ట్విట్ చేశారు.పావు శాతం కూడా మాఫీ చేయకుండా వంద శాతం అయిపోయినట్టు ఫోజులు కొట్టిన ముఖ్యమంత్రికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే.. ఇకనైనా వెంటనే పెంట్లవెల్లి రైతుల గోడు తీర్చాలని అన్నారు.కాగా, నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి సింగిల్ విండోలో 499 మంది రైతులు రుణాలు తీసుకుంటే ఏ ఒక్కరికీ రుణమాఫీ కాలేదు. మూడు విడతల్లో ఒక్క రైతుకు కూడా మాఫీ కాకపోవడంతో వారు ఆవేదన చెందారు. వినతులిచ్చినా, కార్యాలయం చుట్టూ తిరిగినా నెల రోజులుగా అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో పీఏసీఎస్ ముందు రైతులు ధర్నాకు దిగారు. దీనిపై కెటిఆర్ స్పందిస్తూ ట్విట్ చేశారు.


# వరద ముంపుపై ఎన్యుమరేషన్ పూర్తి చేయండి

## పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగాలి

## సహాయక చర్యలపై చంద్రబాబు సమీక్ష

**అమరావతి, నీలగిరి వార్త ప్రతినిధి**

వరద ప్రభావిత ప్రాంతాల్లో 10వ రోజు అందుతున్న సహాయక చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉత్తరాంధ్ర జిల్లాలు, కాకినాడ, తూర్పు గోదావరి, అంబేడ్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి.. భారీ వర్షాలు, ప్రస్తుత పరిస్థితులను సీఎం అడిగి తెలుసుకున్నారు. వరద ముంపుపై ఎన్యుమరేషన్ బుధవారం సాయంత్రానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు సాయంత్రానికి విజయవాడ నగరంలో సాధారణ స్థితి నెలకొంటుందని, పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు. నిత్యావసర సరకుల పంపిణీ సాఫీగా జరుగుతోందని, నేటి సాయంత్రానికి సరుకుల పంపిణీ పూర్తి చేయాలన్నారు. విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొంటే ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించవచ్చని చంద్రబాబు అన్నారు. ఉత్తరాంధ్ర తుపాన్లు అధికంగా సంభవించే ప్రాంతమని, వాటిని ఎదుర్కొనేలా వ్యూహం సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. భారీ వర్ష సూచన ఉన్న ప్రాంతాలను ముందుగానే అప్రమత్తం చేయడంతో ప్రాణనష్టం తప్పిందని ఆయా జిల్లాల అధికారులు సీఎంకు వివరించారు. తూర్పుగోదావరి, అంబేడ్కర్ కోనసీమ, అల్లూరి సీతామారామరాజు, కాకినాడలో ముందస్తు చర్యలతో పరిస్థితులు సాధారణంగానే ఉన్నాయని ఆయా జిల్లాల కలెక్టర్లు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వర్షాలు, వాగులు, వంకల పరిస్థితిపై అప్రమత్తంగా ఉండాలని సీఎం అధికారులను ఆదేశించారు.




# జగన్‌పై దేశద్రోహం కేసు పెట్టాలి





## రాష్ట్రాన్ని దెబ్బతీసే కుట్ర చేశారు

## హోంమంత్రి వంగలపూడి అనిత

**విశాఖపట్నం, నీలగిరి వార్త ప్రతినిధి**

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై దేశద్రోహం కేసు పెట్టాలని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. గత పదిరోజులుగా భారీ వర్షాలు, వరదలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయని చెప్పారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ కలెక్టర్ కార్యాలయంలోనే ఉండి సహాయక చర్యలను ఎప్పటికప్పుడూ పర్యవేక్షించారని వివరించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా సహాయం అందిస్తోందని హోం మంత్రి వంగలపూడి అనిత హామీ ఇచ్చారు. మంగళవారం విశాఖపట్నంలో హోంమంత్రి అనిత మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ...జగన్ రెండుసార్లు బయటికి వచ్చి తమ ప్రభుత్వంపై బురదజల్లి వెళ్లిపోయారని ఆరోపణలు చేశారు. ప్రకాశం బ్యారేజీకి పూర్తిస్థాయిలో వరద చుట్టూ ముడుతుంటే, దానిని కూడావిధ్వంసం చేయడానికి జగన్, వైసీపీ నేతలు ప్రయత్నాలు చేశారని విమర్శలు చేశారు. ఏపీలో విధ్వంసం సృష్టించడానికి బోట్లను, వదిలిపెట్టారని ఇరిగేషన్ అధికారులే చెబుతున్నారని అన్నారు. ప్రకాశం బ్యారేజీ పిల్లర్లను ఢీ కొట్టి ప్రమాదం జరిగితే, కొన్ని వేల మంది ప్రాణాలు పోయేవని హోం మంత్రి వంగలపూడి అనిత ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్దండ రాయపురంలో ఉన్న బోట్లు అక్కడికి ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఈరోజు వరకు బోట్లు పోయాయని ఎవరు ఎందుకు ఫిర్యాదు చేయలేదని నిలదీశారు. వైసీపీ నేతలు నందిగామ సురేష్, తలసీల రఘురాం అనుచరులకు చెందిన బోట్లతోనే ఈ కుట్రకు పాల్పడ్డారని ఆరోపణలు చేశారు. క్రిమినల్ మైండ్ ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం ఆలోచించరనడానికి ఇదొక ఉదాహరణ అని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ఎన్ని వేషాలు వేసిన అవి సాధ్యం కావని అన్నారు. విపత్కర సమయంలో ప్రజలను ఇబ్బంది పెట్టాలని చూడటం దారుణమని అన్నారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి ప్రజలు 11 సీట్లు ఇచ్చినప్పటికీ.. జగన్‌కు ఇంకా బుద్ధి రావడం లేదని తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశద్రోహం కేసు జగన్ మోహన్ రెడ్డిపై పెట్టాలని అన్నారు. సమాజంలో తిరిగే అర్హత ఆయనకి లేదని హోం మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు.

# హేమ కమిటీ నివేదికపై ఏం చర్యలు తీసుకున్నారు

## మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏం చేశారు

## నాలుగేళ్లుగా ఖాళీగా కూర్చున్నారా..

## కేరళ సర్కార్‌కు హైకోర్టు అక్షింతలు

**తిరువనంతపురం, నీలగిరి వార్త ప్రతినిధి**

హేమ కమిటీ రిపోర్ట్ గత కొన్ని రోజులుగా మలయాళ చిత్ర పరిశ్రమను కుదిపేస్తోంది. ఎంతోమంది నటీమణులు చిత్ర పరిశ్రమలో తాము ఎదుర్కొన్న పరిస్థితులను బయటకు వెళ్లగక్కుతున్నారు. ఈ తరుణంలో కేరళ హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేసింది. మలయాళ చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపులను ఆ కమిటీ బయటపెట్టిన తర్వాత కూడా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మీరు ఏం చేస్తున్నారని ప్రశ్నించింది. నాలుగేళ్లు ఖాళీగా కూర్చున్నారా..?అంటూ ప్రభుత్వం తీరుపై ఆందోళన వ్యక్తంచేసింది. రాష్ట్రం ఉదాసీన వైఖరి మమ్మల్ని ఆందోళనకు గురిచేస్తోంది. ఒక కమిటీ వేసి, నాలుగేళ్లు ఖాళీగా కూర్చున్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మీరు ఏం చేస్తున్నారు..? మనలాంటి రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి ఉండటం దారుణం. మన రాష్ట్రంలో మహిళల జనాభానే అధికం. ఈ వేధింపుల వ్యవహారం చిన్న విషయం కాదు. సిట్ అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి' అని కోర్టు పేర్కొంది. అలాగే ప్రభుత్వం మౌనాన్ని ఒక అవకాశంగా చూడొద్దని, ఈ వివక్షాపూరిత పరిస్థితులు మారాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఉన్న చట్టాలతో సమస్యలకు పరిష్కారం లభించకపోతే.. కొత్త చట్టాలను తీసుకురావడం గురించి ప్రభుత్వాలు యోచించాలని సూచించింది. 2017లో కొచ్చిలో మలయాళ నటి కిడ్నాప్ కేసు సంచలనం సృష్టించింది. రౌడీలతో ఆమెపై లైంగిక వేధింపులు జరిపినట్లు నటుడు దిలీప్‌పై ఆరోపణలు వచ్చాయి. ఆ కేసులో అతడు అరెస్టు అయ్యాడు. ఈ నేపథ్యంలో మాలీవుడ్‌లో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలపై అధ్యయనం చేసేందుకు కేరళ ప్రభుత్వం 2019లో జస్టిస్ హేమ నేతృత్వంలో కమిటీని ఏర్పాటుచేసింది. ఇటీవల ఈ కమిటీ మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళల స్థితిగతులపై పలు దిగ్భ్రాం÷-రతికర విషయాలను నివేదికలో పేర్కొంది. సినీ పరిశ్రమలో మహిళల సమస్యలు, వర్కింగ్ కండిషన్లు, రెమ్యూనరేషన్, సాంకేతికరంగంలో మహిళల భాగస్వామ్యం మొదలైన విషయాలపై అధ్యయనం చేసిన కమిటీ.. పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. పలువురు సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం 235 పేజీల నివేదికను కేరళ ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదిక బయటకు వచ్చిన తర్వాత పలువురు నటీమణులు తాము ఎదుర్కొన్న వేధింపులను బయటకు వెల్లడించారు. ఈ ఆరోపణలు కేరళలో సంచలనం సృష్టించాయి. దాంతో కేరళ చిత్రసీమకు చెందిన అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్‌కు మోహన్‌లాల్‌తో సహా ఇతర సభ్యులు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు, నటీమణుల ఆరోపణలు తీవ్రమైన నేపథ్యంలో వాటిని విచారించేందుకు ముఖ్యమంత్రి విజయన్ ఏడుగురు సభ్యులతో సిట్ ఏర్పాటుచేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు.

# గతేడాది మాదిరే నిమజ్జనాలు

## నిమజ్జనం చేయకుండ నిరోధించాలని పిటిషన్

## పిటిషన్ తిరస్కరించిన హైకోర్టు

## హుస్సేన్ సాగర్ చుట్టూ కంచె ఏర్పాటు

## నిమజ్జనాలపై తొలగని సందిగ్ధత

**హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి**


హుస్సేన్ సాగర్ లో వినాయక నిమజ్జనానికి తెలంగాణ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏటా తరహాలోనే ఈసారి కూడా హుస్సేన్ సాగర్‌లో గణెశేష్ నిమజ్జనాలను నిషేధించాలని మరోసారి హైకోర్టులో పిటిషన్ దాఖలైన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. దీంతో హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనాలకు ధర్మాసనం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పిటిషన్ విచారణ సందర్భంగా హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనాలు చేయవద్దని, నీరంతా కలుషితం అవుతోందని పిటిషనర్ వాదనలు వినిపించారు. నిమజ్జనాల విషయంలో గతేడాది హైకోర్టు ఇచ్చిన తీర్పునే ఈసారి కొనసాగించాలని కోర్టును అభ్యర్థించారు. అంతేకాకుండా ప్రస్తుతం కీలకంగా ఉన్న 'హైడ్రా'ను కూడా ఇందులో ప్రతివాదిగా చేర్చాలని విన్నవించారు. అయితే, పూర్తి వాదనలు విన్న తర్వాత ధర్మాసనం 'హైడ్రా'ను ప్రతివాదిగా చేర్చడానికి ఒప్పుకోలేదు. చివరి నిమిషంలో కోర్టు ధిక్కరణ పిటిషనర్ సరికాదని కోర్టు తప్పుబట్టింది. అలాగే ఆ పిటిషన్‌ను ధర్మాసనం తిరస్కరించింది. దీంతో హుస్సేన్ సాగర్‌లో వినాయక నిమజ్జనాలకు గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు అయింది. ఇదిలావుంటే హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనం మరోసారి ఆంక్షల ఉచ్చులో చిక్కుకుంది. హుస్సేన్‌సాగర్‌లో వినాయక నిమజ్జానికి క్రేన్లు ఏర్పాటు చేశామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు వెనక్కి తగ్గింది. హుస్సేన్‌సాగర్‌లో ఇప్పుడు ఎటు చూసినా ఇనుప జాలీలు కనిపిస్తున్నాయి. నిమజ్జనాలకు అనుమతి లేదనే బ్యానర్లు వాటికి కట్టారు. హుస్సేన్ సాగర్‌లో గణెశేష్ నిమజ్జనానికి అనుమతి లేదు.. హైకోర్టు ఆదేశాల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్టు జిహెచ్ఎంసి కమిషనర్, హైదరాబాద్ పోలీసు కమిషనర్ పేర్లతో బ్యానర్లు కట్టారు. దీంతో హుస్సేన్ సాగర్లో గణెశేష్ విగ్రహాల నిమజ్జనం జరుగుతుందా..? లేదా? అనే ఉత్కంఠ కొనసాగుతోంది. మరోవైపు హుస్సేన్‌సాగర్‌లో గణపతి విగ్రహాల నిమజ్జనాలకు అనుమతి ఇవ్వకుండా గతంలో ఉన్న ఆదేశాలు అమలు చేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను హైకోర్టు విచారించింది.. వినాయక నిమజ్జనం సందర్భంగా గతేడాది విగ్రహతయారీదారులు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పు ఇచ్చింది. హుస్సేన్ సాగర్ సహా, హైదరాబాద్‌లోని జలవనరుల్లో ఎక్కడా విగ్రహాలు నిమజ్జనం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. గతేడాది నిమజ్జానికి నాలుగు రోజుల ముందు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆ ఆదేశాలు ఈసారి అమల్లయ్యేలా చూడాలని పిటిషనర్ హైకోర్టును ఆశ్రయించారు.మరోవైపు హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనంపై ఆంక్షల నేపథ్యంలో భాగ్యనగర ఉత్సవ కమిటీ సభ్యులు ఏం విధంగా స్పందిస్తారనేది కూడా ఆసక్తికరంగా మారింది.. వాస్తవానికి వినాయక విగ్రహాల నిమజ్జనం వేళ సుదూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వివిధ రకాల విగ్రహాలతో ట్యాంక్‌బండ్ వద్దకు తరలివస్తారు? ప్రతి ఏడాది గణెశేష్ నిమజ్జనం సమయానికి ఈ అంశం తెర మీదికి వస్తుంది.



NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# హైడ్రా పరిధి మరింత విస్తరించాలి!




తెలంగాణా ప్రాంతంలో విస్తారమైన సహజ వనరులు ఉన్నాయి. లక్షలాది ఎకరాల వ్యవసాయ భూములతో పాటు, ఇనాం, దేవాదాయ, ధర్మాదాయ, వక్ఫ్ భూములు, అసైన్డ్ భూములు ఉన్నాయి. ఆనాడు కోస్తాంధ్ర ప్రాంతానికి చెందిన అగ్రకుల సంపన్నవర్గం తెలంగాణ జవ జీవాలను పీల్చివేసింది. దేశంలోని బడా పారిశ్రామికవేత్తలు ఈ దోపిడికి ఆ రోజు అండగా నిలబడ్డారు. వెనుకబడిన తెలంగాణ ప్రాంతం వనరులను దోపిడీ చేస్తూ, ఇక్కడి ప్రజలను అణచివేతకు గురి చేస్తూ పరిశ్రమలు, విద్యా, వైద్యం, విద్యుత్, రవాణా, కమ్యునికేషన్, బ్యాంకింగ్... వంటి అన్ని కీలక రంగాలలో ప్రైవేటు ఆధిపత్యం జొప్పించారు. సామ్రాజ్యవాద మార్కెట్ సంస్కృతితో తెలంగాణలో విషం నింపారు.తెలంగాణ ప్రజల సమస్యలకు పరిష్కారం ప్రత్యేక రాష్ట్రంతోనే తీరిపోదని ఈ దశాబ్ది పాలనలో తేటతెల్లమైంది. సామ్రాజ్యవాదం, ప్రపంచ బ్యాంకు నిర్దేశిస్తున్న విధానాలలో ఈ ప్రాంత ప్రజలకు అభివృద్ధి లేదు. ఈ తరుణంలో స్థానిక వనరులతో, స్వావలంబన విధానాలతో కింది నుంచి జరిగే అభివృద్ధి నిజమైన అభివృద్ధిగా నిలబడుతుంది. ఈ దిశగా తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ ప్రజల నిర్దిష్టమైన సమస్యలకు నిర్దిష్టమైన పరిష్కార మార్గాలను చూపే విధమైన అభివృద్ధి విధానం కీలకం. ఇందుకు అనుగుణంగా అన్ని ప్రజా సముదాయాలకు అభివృద్ధి సమతూకంలో అందేలా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇవ్వగలగాలి. అప్పుడు మాత్రమే 'హైడ్రా'తో చేపడుతున్న కూల్చివేతల పట్ల ప్రజల్లో నమ్మకం కలుగుతుంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 'హైడ్రా'ను హైదారాబాద్‌కు మాత్రమే పరిమితం చేస్తామని చెప్పడంగాక రాష్ట్రం మొత్తం 'హైడ్రా'ను విస్తరింపచేయాలి.

ఉమ్మడి రంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నల్లగొండ తదితర ప్రాంతాల్లో రియల్టర్ల చేతుల్లో ఉన్న రియల్ ఎస్టేట్ భూములను, ఆంధ్రా కాలనీల భూములను స్వాధీన పరచుకుని ఆయా జిల్లాల్లో పేదలకు పంచిపెట్టాలి. అంతేగాక తెలంగాణా ఉద్యమం సందర్భంగా ఫిలింసిటీ, లాంకోహిల్స్, చిత్రపురి తదితర భూముల స్వాధీనం గురించిన డిమాండ్ ముందుకొచ్చింది. గత కేసీఆర్ ప్రభుత్వం అధికార బలంతో తెలంగాణ వ్యాప్తంగా ఆయా జిల్లాల్లో అక్రమంగా నిర్మించిన విలాసవంతమైన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలను ప్రభుత్వం వెంటనే స్వాధీనపరచుకోవాలి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కోస్తా ఆంధ్ర సంపన్నుల ఆధిపత్యాన్ని వేగంగా తొలగించి వేయాలి. సికింద్రాబాద్ హైదరాబాద్ జంట నగరాల్లో సినీ నిర్మాతలు, తదితర సంపన్నులు ఆక్రమించుకున్న విలువైన భూములను స్వాధీనపరచుకుని ప్రజలకు పంచాలి. పరిశ్రమల వ్యర్థ పదార్థాలను మూసీ నదిలోకి వదలకుండా చూడాలి. ఈ వ్యర్థ పదార్థాల వలన తలెత్తిన పర్యావరణ కాలుష్యం, తాగునీటి కొరత, వ్యవసాయ భూములు పనికి రాకుండా పోవడం వంటి సమస్యల కోసం శాశ్వత పరిష్కారాలు వెతకాలి. తెలంగాణ పరిశ్రమల్లో వచ్చే లాభాలు ఈ ప్రాంత అభివృద్ధికే ఖర్చు పెట్టాలి. హైదరాబాద్‌లోని సంపన్న కాలనీవాసులకు నీరందించే విధంగా వాడుకుంటున్న సింగూరు, మంజీరా జలాశయాల నీటిని బస్తీవాసులకు కూడా అందివ్వాలి. ఆ అవినీతికి కుంభకోణానికి పాల్పడే రాజకీయ నాయకుల ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆస్తులు జప్తు చేయాలి. బడా పారిశ్రామిక వాణిజ్య వర్గాలకు సామ్రాజ్యవాదులకు ప్రభుత్వం ఇస్తున్న ప్రత్యక్ష పరోక్ష రాయితీలను, సబ్సిడీలను ఈ తరుణంలోనే నిలిపివేయాలి. వీరు వివిధ రూపాల్లో ఎగవేస్తున్న బకాయిల్ని వెంటనే వసూలు చేయాలి. అన్ని రకాల మిగులు భూములన్నీ పేద రైతాంగానికి పంచాలి. భూస్వాముల నుంచి రైతాంగం తిరిగి స్వాధీనపరుచుకున్న భూములకు పట్టాలు, రైతు భరోసా పథకాలు వర్తింపచేయాలి. ప్రభుత్వ భూములు, నదులు, ఏర్లు, బఫర్ జోన్లు, దేవాదాయ, వక్ఫ్ భూములను ఆక్రమంగా ఆక్రమించి పాగా వేసిన భూ కబ్జాదారుల్లో ఇప్పుడు హైడ్రా వల్ల భయాందోళనలు, అలజడులు మొదలయ్యాయి. హైడ్రా నిజాయితీతో నిబద్ధతతో పని చేయాలని, దాన్ని తెలంగాణ వ్యాప్తంగా విస్తరింపచేయాలనీ సాధారణ ప్రజల నుంచి డిమాండ్ పెరుగుతున్నది.

## ఐడీబీఐ బ్యాంక్ 111వ శాఖలకు విస్తరణ



ఐడీబీఐ బ్యాంక్ 111వ శాఖలకు విస్తరణహైదరాబాద్ : ఐడీబీఐ బ్యాంక్ హైదరాబాద్ జోన్‌లో 111 శాఖలకు విస్తరించినట్లు ప్రకటించింది. నగరంలోని ముషీరాబాద్‌లో కొత్త శాఖను ఏర్పాటు చేయడం ద్వారా ఈ స్థాయికి చేరినట్టు పేర్కొంది. ఈ కొత్త శాఖను బ్యాంకు అధికారులతో కలిసి ఐఆర్ఎస్ అధికారి, ఆదాయపన్ను శాఖ కమిషనర్ జీవన్ లాల్ లావిడియా ప్రారంభించారు. ఇది హైదరాబాద్ జోన్‌లో 111వ శాఖ కాగా, తెలంగాణలో 51వ శాఖ అని ఆ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో ఐడీబీఐ బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ శరత్ కామత్, డిప్యూటీ జోనల్ హెడ్ వి వాసుదేవన్, జీఎం ఆర్‌హెచ్ సందీప్ పట్నాయక్, బ్రాంచ్ హెడ్ దీప్తి అన్నెపు పాల్గొన్నారు.

## ఎల్ఐసీ నూతన ప్రీమియంలో 35 శాతం వృద్ధి


### ఎల్ఐసీ నూతన ప్రీమియంలో 35 శాతం వృద్ధి - ఆగస్టులో రూ.19,309 కోట్లుగా నమోదు

ముంబయి : ప్రభుత్వ రంగంలోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) నూతన ప్రీమియం వసూళ్లలో దూసుకుపోతుంది. ప్రస్తుత ఏడాది ఆగస్టులో 35.10 శాతం వృద్ధితో రూ.19,309.10 కోట్ల నూతన వ్యాపార ప్రీమియంను వసూలు చేసింది. 2023 ఇదే నెలలో రూ.14,292.53 కోట్ల ప్రీమియం నమోదయ్యింది. లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ వెల్లడించిన గణంకాల ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఐదు మాసాల్లో ఎల్ఐసి నూతన వ్యాపార ప్రీమియం 27.73 శాతం పెరిగి రూ.95,180.63 కోట్లకు పెరిగింది. ఇంతక్రితం ఏడాది ఇదే కాలంలో రూ.74,516.31 కోట్లుగా చోటు చేసుకుంది.2024 ఆగస్టులో వ్యక్తిగత ప్రీమియం సెగ్మెంట్‌లో 4.60 శాతం వృద్ధితో రూ.5,047.36 కోట్ల వ్యాపారం నమోదు చేసింది. 2023 ఇదే నెలలో రూ.4,825.52 కోట్ల ప్రీమియం నమోదయ్యింది. ఈ ప్రభుత్వ రంగ బీమా సంస్థ గడిచిన ఆగస్టులో 4.45 శాతం తగ్గుదలతో 16.36 లక్షల కొత్త పాలసీలను జారీ చేసింది. 2023 ఇదే నెలలో 17.12 పాలసీలను విక్రయించింది.

# ఢిల్లీ ఎయిర్‌పోర్టులో జీఎంఆర్‌కు మరో 10 శాతం వాటా

### ఫ్రాపోర్ట్ ఎజి ఫ్రాంక్‌ఫర్ట్‌తో ఒప్పందం

న్యూఢిల్లీ :




ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ (డీఏఐఎల్)లోని మరో 10 శాతం వాటా కొనుగోలుకు జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఒప్పందం కుదర్చుకుంది. ఈ వాటాను ఫ్రాపోర్ట్ ఏజీ ఫ్రాంక్‌ఫర్ట్ ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ వాల్డ్‌వైడ్ నుంచి దాదాపు రూ.1057 కోట్లతో కొనుగోలు చేస్తోంది. సోమవారం ఈ విషయాన్ని జీఎంఆర్ గ్రూపు ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇచ్చింది. డీఏఐఎల్‌లో ప్రస్తుతం జీఎంఆర్ ఇన్‌ఫ్రాకు 64 శాతం పెయిడ్ అప్ క్యాపిటల్ (చెల్లింపు మూలధనం) వాటా ఉంది. ప్రతిపాదిత 10 శాతం వాటా స్వాధీనంతో మొత్తం వాటా 74 శాతానికి చేరనుంది. డీఏఐఎల్‌లో మిగితా 26 శాతం వాటా ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) కలిగి ఉంది. ఈ ఒప్పందానికి ఎఏఐ ఆమోదం కూడా లభించాల్సి ఉంది. ఈ ఒప్పందం జరిగిన తర్వాత 180 రోజుల్లో అమల్లోకి రానుంది. డీఏఐఎల్‌లో అదనపు వాటాను కొనుగోలు చేయడం గ్రూప్ యొక్క ప్రధాన ఆస్తులలో మా ఉనికిని మరింత విస్తరించనుందని జీఎంఆర్ గ్రూపు కార్పొరేట్ చైర్మెన్ కిరణ్ కుమార్ గ్రంధి పేర్కొన్నారు. ఈ స్వాధీనం తమ లక్ష్యానికి అనుగుణంగా ఉందన్నారు. తమ పోర్టుపోలియోలో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌కు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు.

## ఫిట్‌డేలో మహేష్ బాబు పెట్టుబడులు

ఫిట్‌డేలో మహేష్ బాబు పెట్టుబడులుహైదరాబాద్: ప్రముఖ హీరో మహేష్ బాబుకు చెందిన సంస్థ జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి వ్యూహాత్మక పెట్టుబడిని అందుకున్నట్లు న్యూట్రాస్యూటికల్ స్టార్టప్ అయిన ఫిట్‌డే వెల్లడించింది. పోషకాహారం, ఆరోగ్యకరమైన స్నాక్స్ పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలనే ఫిట్‌డే యొక్క మిషన్‌లో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని ఫిట్‌డే వ్యవస్థాపకుడు, సీఈఓ సురేష్ రాజు తెలిపారు. మహేష్ బాబు పెట్టుబడి ఫిట్‌డే రిటైల్ కార్యకలాపాలను విస్తరించేందుకు, కొత్త మార్కెట్‌లలోకి ప్రవేశించేందుకు తోడ్పడుతుందన్నారు.




NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

### టీ-హబ్ 'ల్యాబ్2మార్కెట్ '

న్యూఢిల్లీ:

ల్యాబ్2మార్కెట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించినట్లు హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్ ఇంక్యుబేటర్ టీ-హబ్ సోమవారం ప్రకటించింది. వినూత్న పరిశోధనల ద్వారా మార్కెట్‌కు అవసరమైన సరికొత్త ఆవిష్కరణ లు చేపట్టడమే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశం. ఈ ప్రోగ్రామ్‌లో పాలుపంచుకునేందుకు 200 దరఖాస్తులు రాగా, 23 స్టార్ట్‌పలను ఎంపిక చేసినట్లు టీ-హబ్ వెల్లడించింది. పరిశోధకులు, ఆవిష్కర్తలు తమ ఆలోచనలకు వాణిజ్య రూపమిచ్చేందుకు ఈ కార్యక్రమం దోహదపడనుందని టీ-హబ్ పేర్కొంది. వీరిని ఇండస్ట్రీ నిపుణులు పర్యవేక్షించడం, మార్గనిర్దేశం చేయడంతోపాటు ఆలోచనలను వ్యాపారీకరించడం తో ఎదురయ్యే సవాళ్ల పరిష్కరించడంలోనూ తోడ్పడనున్నట్లు తెలిపింది.

## స్పైస్‌జెట్ సమస్య పరిశీలిస్తున్నాం

న్యూఢిల్లీ:

విమానయాన సంస్థ స్పైస్‌జెట్ ఎదుర్కొంటున్న సమస్యను పరిశీలిస్తున్నామని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఆ సంస్థ సక్రమంగా కార్యకలాపాలు చేపట్టేందుకు వీలుగా విమానయాన రంగం లో సమతూకం తీసుకురావాలనుకుంటున్నామని, ఆ నేపథ్యంలో సంస్థ సమస్యల పరిష్కారానికి చేయూత అందించాలనుకుంటున్నామని తెలిపారు. ఫిక్కి నిర్వహించిన సదస్సులో పాల్గొన్న సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి స్పందించారు. దేశీయ మార్కెట్లో డిమాండు పెరుగుతున్న దృష్ట్యా మరిన్ని విమానయాన సంస్థలు సర్వీసులు ప్రారంభించడానికి వెసులుబాటు కల్పించాలన్నది తమ ధ్యేయమని మంత్రి చెప్పారు.



# పాపం పాపయ్య..

నీలగిరి వార్త ప్రతినిధి ఆదిలాబాద్ అనిల్ భగత్ :



మాజీ జర్నలిస్ట్ మామిడి పాపయ్య అంటే దశాబ్దం న్నర క్రితం వరకు ఉమ్మడి జిల్లాలోనే తెలియని వ్యక్తులు లేరు. రెండు దశాబ్దాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో పాపయ్య తీవ్రంగా గాయపడ్డారు. తలకు బలమైన గాయం కావడంతో అందర్నీ పూర్తిగా గుర్తించే స్థితిలో లేకపోవడం దానికి తోడు మతిస్థిమితంతో బలహీనపడిపోయారు. మందమర్రి మండలంలోని చేతల పూర్ గ్రామంలో పుట్టిన పాపయ్య జిల్లా పరిషత్ పాఠశాల అనంతరం బెల్లంపల్లి, మంచిర్యాల కళాశాలలో చదువుకున్నారు. నాటి పరిస్థితుల్లో నెలకొని ఉన్న ఫ్యూడల్ వ్యవస్థపై తిరగబడిన వ్యక్తుల్లో పాపయ్య ఒక్కరు. నిషేధిత సంస్థ సింగరేణి కార్మిక సమైక్యలో సైతం పని చేసి అనేక కేసులను ఎదురుకున్నారు. తదనంతరం సిరా



చుక్కలతో సావాసం చేసి అక్షర యోధుడిగా నిలిచిన పాపయ్య శ్రీనివాస్ రెడ్డి కాలనీలో నివాసం ఉండేవారు. (ప్రస్తుతం ఉపరితల గనిలో అనవాలు లేకుండా పోయిన కాలనీ అది). నిర్బంధ సమయంలో వృత్తి పరంగా నిజాలను నిర్భయంగా వెలుగులోకి తేవడంతో పాపయ్య పేరు కోల్ బెల్ట్ వ్యాప్తంగా మారుమ్రోగింది మంచి ఆదరణ లభించింది. రోడ్డు ప్రమాదం, అనారోగ్యంతో పాపయ్య మంచం పట్టగా ఆర్థిక ఇబ్బందులు, పొట్ట కుట్టి కోసం కుటుంబం చిన్నాభిన్నం అయ్యింది. నేటికి అనారోగ్య సమస్యలతో ఒంటరిగా ఉన్న పాపయ్యను తన అక్క చేరదీసి తల్లీల చూసుకుంటుంది. ప్రస్తుతం పాత బస్టాండ్ ప్రాంతంలోని విద్య నగర్'లో నివసిస్తున్నారు. మార్కెట్, బస్టాండ్, యపల్, పాల చెట్టు ప్రాంతాల్లో వాహనదారులను లిఫ్ట్ అడుగుతూ కనిపించే అత్యంత సామాన్యుడు ఓ మాజీ ఉద్యమకారుడు, మాజీ జర్నలిస్ట్ అనే విషయం అత్యధికులకు తెలియకపోవచ్చు. నాలుగు పదుల వయసు పైబడిన చాయ్ దుకాణం వెంకన్న లాంటి ఉచితంగా టి ఇవ్వడం, అలాగే స్థానికులు మనసున్న వారు ఎవరికైనా పాపయ్య కనిపిస్తే వెంటనే కౌగలించుకొని టి, టిఫిన్, భోజనం చేపించి వందో రెండు వందలో జేబులో పెట్టేవారు లేకపోలేదు. కొంత మతిస్థిమితం సమస్య ఉన్న జేబులో మాడ్చిపెట్టిన కాగితాలు, పలువురు ప్రముఖుల చేరవానిల నెంబర్లను రాసుకున్న చిట్టీలు, నిద్రలో కూడా కలం వీడని పాపయ్యను చూస్తే ఎవరికైనా మతిపోవాల్సిందే. పట్టణ గ్రామీణ జర్నలిస్టుల బాధలు, బతుకులు ప్రభుత్వాలు, పాలకులు ఏ మేరకు అర్థం చేసుకుంటాయో ఏమో కాని కలాం యోధులకు మాత్రం కనువిప్పు కలిగిస్తుంది, పాపం పాపయ్య అంటూ కంట తడి పెట్టిస్తుంది కలాం యోధుడి ఒంటరి జీవితం అనేది మాత్రం అక్షర సత్యం...

# సుపరిపాలన పోయి.. బుల్‌డోజర్ పాలన వస్తోంది

### బలహీన వర్గాలపైనే మీ ప్రతాపమా రేవంతన్న

### బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆగ్రహం

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

బడుగు, బలహీన వర్గాలకు సుపరిపాలన అందించాల్సింది పోయి.. వారి జీవితాలపైకి బుల్డోజర్లను పంపుతున్నారని రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదల జీవితాలతో చెలగాట మాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆర్ఎస్పీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాయకష్టం చేసి, పస్తులుండి సంపాదించుకున్న ఆస్తిని నేలపాలు చేసిన రేవంత్ రెడ్డిపై ఆర్ఎస్పీ నిప్పులు చెరిగారు.నాడు వేదాలు వల్లించినందుకు మా నాలుకలను కోశారు.. శ్లోకాలను విన్నందుకు మా చెవుల్లో సీసం పోశారు.. తపస్సు చేసినందుకు మా శంభూకుడి తల నరికారు.. విశ్వాంతరాలను శోధించాలనుకొన్న మా రోహిత్ వేములను ఉరి వేశారు.. గుర్రాలనెక్కినందుకు, మీసాలు పెంచినందుకు రాళ్లతో కొట్టి చంపారు.. చదువుకుందామని గురుకులాలకొస్తే మా మట్టి దేహాలనుండి వాసనొస్తుందని ద్వేషిస్తారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. నేడు.. పొట్టచేతబట్టుకొని పట్నమొచ్చి పస్తులుండి, పిల్లలను చదివించుకుందమంటే మా గుడిసెలను కూలగొట్టి చివరికి మా బిడ్డల పుస్తకాలను కూడా ధ్వంసం చేస్తున్నరు అని ఆర్ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. నేటి ఇందిరమ్మ రాజ్యంలో.. జ్ఞానం నశించాలి.. అజ్ఞానం వర్ధిల్లాలి.. అమరులు ఒక కల.. తెలంగాణ ఒక వధ్యశిల.. ప్రజలు రోడ్లమీదనే బతకాలి.. హైడ్రా మాత్రం బాగా బతకాలి.. బంగళాల్లో సేదదీరుతున్న రేవంతన్న భట్టన్నలు మాత్రం వర్ధిల్లాలి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. చివరగా ప్రతీకార పాలన జిందాబాద్ అంటూ తన ట్వీట్‌ను ఆర్ఎస్పీ ముగించారు.

# పల్నాడులో దాడులపై స్పందించరా

### హోంమంత్రి అనితపై నాగార్జున ఆగ్రహం

అమరావతి, పల్నాడు జిల్లాల్లో అధికార కూటమి ప్రభుత్వం ఇష్టానురీతిన వ్యవహరిస్తున్నారని వైసీపీ నాయకుడు , మాజీ మంత్రి మేరుగు నాగార్జున ఆరోపించారు. వైసీపీ నాయకులను భయపెట్టాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. మంగళవారం పల్నాడు జిల్లాలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకర్రావుపై టీడీపీ నాయకులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. పల్నాడులో జరుగుతున్న దాడులపై హోం మంత్రి అనిత ఎందుకు స్పందించడం లేదని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదని గుర్తుపెట్టుకోవాలని సూచించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల సమక్షంలోనే దాడులు, విధ్వంసాలు చేయడం దారుణమని ఆరోపించారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులు కర్రలు, రాళ్లు తీసుకుని రోడ్లపైకి వస్తుంటే వారిని ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. దాడులకు పాల్పడుతున్న అధికార పక్ష నాయకులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అధికారం శాశ్వతం కాదు.. టీడీపీ నేతలు, కార్యకర్తలు ఈ విషయం గుర్తుపెట్టుకోవాలని మాజీ మంత్రి మేరుగు నాగార్జున హెచ్చరించారు .


# కొత్త గుర్తింపు కార్మిక సంఘం ముందు గంపెడు సమస్యలు..




ఎట్టకేలకు ఎనిమిది నెలల తదుపరి గుర్తి%శీ%పు పత్రాన్ని అందుకున్నా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ( ఏ ఐ యు టీ సి) ముందు గంపెడు సమస్యలు ఉన్నాయి. గత డిసెంబర్ లో ఎన్నికలు జరిగినప్పటికీ ఈ నెల 9న కంపనీ ఛైర్మెన్ బలరాం నాయక్ గుర్తింపు పత్రాన్ని అందించారు. అయితే ఈ సారి గుర్తింపు పెద్దా సవాల్ గానే నిలువనుంది. ఈ విషయాన్ని ముందే గ్రహించిన గుర్తింపు కార్మిక సంఘం నాయకుడు సీతారామయ్య మాట్లాడుతూ గుర్తింపు పత్రం ఇవ్వడమే కాదు కార్మిక సమస్యల పరిష్కారానికి యాజమాన్యం సహకరించాలని ప్రకటించి తన లవుక్యాన్ని ప్రదర్శించారు. వాస్తవానికి ఆర్థిక భారం లేని సమస్యలన్నీ యాజమాన్యం సులువుగా పరిష్కరించవచ్చు. కానీ యాజమాన్యం మొండికి వెళ్లడంలో దిట్ట. అందుకే సింగరేణిలో గతంలో చాలా సమ్మెలు జరిగాయి. ప్రధానంగా లాభాల వాటా బోనస్ చెల్లింపు సమస్య, కార్మిక వర్గం 35 శాతం కోరుకుంటున్నది. 1999లో 10 శాతంతో ప్రారంభమైన ఈ బోనస్ క్రమేణా 32 శాతంకు పెరిగింది. కానీ ప్రతిసారి ఏదో ఒక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాజకీయ లబ్ధి కోసం పెంచారు. కానీ ఈ సారి ఎలాంటి ఎన్నికలు లేనందున పెంపు ఉంటుంది, లేనిది చూడాలి. కనీసం స్థానిక ఎన్నికలు కూడా దరిదాపుల్లో లేవు. అలాగే 2017లో ముఖ్యమంత్రి హోదాలో హామీ ఇచ్చిన మారు పెర్ల మార్పు ఇంకా అమలు కాలేదు. కొత్త సంఘానికి ఇది ఒక సవాల్ కావచ్చు. దీనితో చాలా మంది కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్య పరిస్కరిస్తే కంపనీ మీదా పడే ఆర్థిక భారం కూడా ఏమి లేదు. ఆగస్టులో జరిగిన పలు ఉద్యోగ నియామక పరీక్ష ఫలితాలు ఇప్పటివరకు వెల్లడి కాలేదు. ఆన్ లైన్ లో పరీక్షలు జరిగినా ఫలితాల వెల్లడినీ తొందరగా చెపించాల్సిన బాధ్యత ఉంది. ఆలస్యం కావడంతో పలు అనుమానాలు వస్తున్నాయి. 11వ వేజ్ బోర్డులో రిటైర్ అయినా కార్మికుల పెన్షన్ రివైజ్ చేసి ఏరియారెస్ తో పాటు చెల్లించాలి. దీనితో పాటు మెరుగైన వైద్యం వారికి దక్కాలి. అలాగే కార్మికుల స్వంత ఇంటి పథకం ప్రధాన సమస్యగా ఉన్నది. ప్రస్తుతం కంపనీ లో 12 వేల గృహాలు అదనంగా ఉన్నాయి. కోల్ ఇండియాలో పేర్బ్ అలవెన్స్ కార్మికులకు అక్కడి యాజమాన్యాలు చేల్లిస్తున్నాయి. సింగరేణిలో మాత్రం అధికారులకు తప్పా మిగితా వారికి రావడం లేదు. ఈ సమస్య గత అనేక ఏండ్లుగా పెండింగ్ లో ఉన్నది. కంపనీ సాధిస్తున్న లాభాల్లో ఔట్ సోర్సింగ్ కార్మికుల శ్రమ కూడా ఉన్నది. ఇప్పుడు ఈ కార్మికులు కూడా లాభాల్లో వాట బోనస్ డిమాండ్ చేస్తున్నారు. మరో ముఖ్య సమస్య మెడికల్ బోర్డులో అవినీతి. ఇది ప్రతి నెల సుమారు 10 కోట్ల రూపాయలకు పైగా బహిరంగంగా చేతులు మారుతున్నాయి. ఇప్పటికీ 5 వందల కోట్లకు పైగా దందా జరిగింది. దీనిని అరికట్టి 1981 స్వర్గీయ కొమురయ్య చేసిన ఒప్పందం అములు చెయ్యాలని మరో ప్రధాన సమస్య. నిజానికి అనారోగ్యం పాలైన కార్మికులు కాకుండా లంచం పెట్టినా వారు అన్ ఫిట్ అవుతున్నారు అనే సమస్య ఉన్నది. ఈ దందా గురించి కంపనీ ఛైర్మెన్ తో సహ అందరికీ తెలిసిన అరికట్టలేక పోతున్నారు. ప్రస్తుతం 8 లక్షల లంచం నడుస్తున్నది. తన ఉద్యోగం తన (అనారోగ్యంతో) వారసులకు ఇవ్వడానికి లంచం తప్పని సరి అయింది.

### కొత్త గనులు ప్రారంభం

ప్రస్తుతం కొత్త గనుల ఆవస్యకత ఎంతో ఉన్నది. ఇప్పుడు ఉత్పత్తి సాదిస్తున్నా గనుల్లో బొగ్గు నిల్వలు తగ్గి పోతున్నాయి. కంపనీ మనుగడ ఉద్యోగ ఉపాది అవకాశాల కోసం నూతన గనుల అవసరం ఎంతో ఉన్నది. ఈ మేరకు ప్రభుత్వం, యాజమాన్యం, గెలిచిన సంఘాలు కృషి చేయాలి. ఇలా అనేక సమస్యలు ఇంకా అపరిష్కృతంగా ఉన్నాయి. వీటితో పాటు గుర్తింపు సంఘం కాల పరిమితి 2 యేండ్ల నుంచి 4 యేండ్ల పెంపుకు న్యాయ పోరాటం చేయాల్సిన సమస్య మరొకటి ఉండనే ఉంది. ఈ సమస్యల్లో కొన్ని యాజమాన్య పరిదిలోనివి కాగా మరికొన్ని ప్రభుత్వ పరిధిలోనివి కూడా ఉన్నాయి. ఐతే ఆరు ఏరియాల్లో



కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘం ఐ ఎన్ టి యు సి ప్రాతినిధ్య సంఘంగా గెలిచినందున కార్మిక సమస్యల పరిష్కారంలో దాని బాధ్యత కూడా ఎంతో ఉంటుంది.

పోతుల పరంధాం కుమార్
సీనియర్ జర్నలిస్టు
9705346713


# పాడైన ఎలక్ట్రానిక్ వస్తువులు బాగు చేయండి

### ప్రజల ఇబ్బందులను గుర్తించి పనిచేయండి

### ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధులతో బాబు భేటీ

విజయవాడ, నీలగిరి వార్త ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్‌లో గత వారం రోజులుగా భారీ వర్షాలు పడుతున్నాయి. వానలు ఏకధాటిగా కురవడంతో విజయవాడలోని బుడమేరు పొంగి ఉధృతంగా ప్రవహిస్తోంది. బుడమేరు ఉధృతికి లోతట్టు ప్రాంతాల్లోని కాలనీలు పూర్తిగా నీటమునిగాయి. పలువురి ఇళ్లల్లోని వస్తువులు నీటికి కొట్టుకుపోగా.. మరికొన్ని ఎలక్ట్రానిక్ వస్తువులు పూర్తిగా పాడయ్యాయి. దీంతో బాధితులు లబోదిబో మంటున్నారు. బాధితుల సమస్యలను అధికారులు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి బాధితులకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఇందులో భాగంగానే మంగళవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో వివిధ రకాల ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధులతో



సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఆయా కంపెనీల ప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ... భారీ వర్షాల నేపథ్యంలో విజయవాడను వరదలు ముంచెత్తాయని.. దీంతో ఎలక్ట్రానిక్ వస్తువులు దెబ్బతిన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. వాటి రిపేర్లు చేసే అంశంపై కంపెనీల ప్రతినిధులు బాధితులకు అండగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. వరదలతో ప్రజల ఇళ్లల్లోని ఎలక్ట్రానిక్ వస్తువులు తడిసి పాడైపోయాయని చెప్పారు. కంపెనీలు సామాజిక బాధ్యతతో బాధితుల ఎలక్ట్రానిక్ వస్తువులు రిపేర్ చేయడానికి ముందుకు రావాలని సూచించారు. స్పేర్ పార్ట్స్ డిస్కౌంట్‌లో అందించాలని విన్నవించారు. ఎలక్ట్రానిక్ కంపెనీల సేవల బృందాలు ఒకే వేదిక మీదకు వచ్చి సర్వీస్ అందిస్తే మంచి ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఇప్పుడు ఆయా కంపెనీల ప్రతినిధులు స్పందించే తీరే కష్టమర్లలో ఆ కంపెనీ బ్రాండ్ నిలబడేలా చేస్తుందని అన్నారు. కంపెనీల వారిగా హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి అదనంగా టెక్నీషియన్లను ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు విన్నవించారు. వారం రోజులు టా÷-గ్గ÷ట్ పెట్టుకుని పని చేయాలని కంపెనీల యాజమాన్యాలను సీఎం చంద్రబాబు కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తితో.. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక సర్వీస్ హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి సేవలు అందజేస్తామని కంపెనీల ప్రతినిధులు బాధితులకు హామీ ఇచ్చారు.

# లోన్ యాప్ వేధింపులకు మరొకరు బలి

### రుణం చెల్లించినా ఆగని వేధింపులు

### తట్టుకోలేక వ్యక్తి బలవన్మరణం

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

లోన్ యాప్‌ల కారణంగా ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. అధిక వడ్డీతో పాటు లోన్ యాప్ నిర్వాహకులు తీవ్ర ఇబ్బందికి గురి చేస్తుండటంతో మానసిక సంఘర్షణకు లోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తాజాగా రుణ యాప్ నిర్వాహకుల వేధింపులకు ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. లోన్ యాప్ వేధింపులు తాళలేక సుచిత్ర నివాసి వినోద్ ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందాడు. వరంగల్‌కు చెందిన వినోద్ తన భార్యాపిల్లలతో కలిసి.. హైదరాబాద్‌లోని సుచిత్ర ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. ఇటీవల అతను లోన్ యాప్‌లో కొంత రుణం తీసుకున్నాడు.తండ్రి అనారోగ్యం పాలవడంతో వైద్యం కోసం లోన్ యాప్‌లో తన భార్య పోటో పెట్టి కొంత మొత్తం లోన్ తీసుకున్నాడు. తొలుత బాగానే రుణం చెల్లించేవాడు. ఆ తరువాత ఆర్థిక ఇబ్బందుల కారణంగా రుణం చెల్లింపులో కాస్త జాప్యం జరిగింది. ఈ మధ్య సకాలంలో చెల్లింపులు చేయలేకపోవడంతో రుణ యాప్ వేధింపులు ప్రారంభించింది. దీంతో లోన్ యాప్ నిర్వాహకులు దారుణానికి పాల్పడ్డారు. వినోద్‌ను అతని భార్య ఫోటోలను మార్ఫింగ్ చేసి.. వారి బంధువులు, స్నేహితులకు పంపిస్తామంటూ బెదిరింపులకు దిగారు. దీంతో భయపడిన వినోద్ నానా తంటాలు పడి.. ఎట్టకేలకు రుణం మొత్తం చెల్లించాడు. అయినా ఇంకా చెల్లించాలంటూ రుణ యాప్ నుంచి వేధింపులు ఎక్కువయ్యాయి. మొత్తంగా అప్పు చేసి మరీ 2 లక్షల రూపాయలకు పైగా చెల్లించాడు. అయినా లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులు తగ్గలేదు. పైగా అన్నంత పనీ చేశారు. వినోద్ భార్య ఫోటోలు మార్ఫింగ్ చేసి అతని బంధువులు, స్నేహితులకు పంపించారు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన వినోద్.. భార్యాపిల్లలను ఆదివారం తన తమ్ముడి ఇంటికి పంపించాడు. అనంతరం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సాయంత్రం ఇంటికి వచ్చిన భార్యకు వినోద్ విగతజీవిగా కనిపించాడు. గత్యంతరం లేని పరిస్థితుల్లో తీవ్ర మనస్థాపంతో వినోద్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వెంటనే ఆమె పోలీసులకు సమాచారం అందించింది. వారం రోజుల క్రితం జీడిమెట్ల కు చెందిన బానుప్రకాష్ అనే విద్యార్థి.. లోన్ యాప్ వేధింపులు భరించలేక ఫాక్స్ సాగర్ లేక్ లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.

# ఐదేళ్ల జగన్ పాలన అంతా అరాచకమే

అమరావతి, నీలగిరి వార్త ప్రతినిధి

ప్రకాశం బ్యారేజీ గేట్లను పడవలతో ఢీకొట్టిన ఘటన వైకాపా అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, నందిగం సురేష్, తలశీల రఘురాంల కుట్రేనని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆరోపించారు. అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గత ఐదేళ్ల జగన్ పాలన అంతా అరాచకమని మండిపడ్డారు. కుట్రలు, కుతంత్రాలతో వైఎస్ జగన్ పాలన సాగించారని విమర్శించారు. జగన్ పాలన అంతా నేరపూరితమేనన్నారు. జాతీయ సంపదైన ప్రకాశం బ్యారేజీను కుట్రతో ధ్వంసం చేయాలనుకున్నారని, ఇది దేశ ద్రోహం నేరంతో సమానమని మండిపడ్డారు. చట్టబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాలు చేయాలని కుట్ర పన్ని పడవలతో ప్రకాశం బ్యారేజీని ఢీ కొట్టేలా వ్యూహం పన్నారని ధ్వజమెత్తారు. ఆ పడవలు సరిగ్గా బ్యారేజీని ఢీకొని ఉంటే గ్రామాలన్నీ మునిగిపోయి ప్రజలు ధన, ప్రాణాలు కోల్పోయే వారన్నారు.

Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
బుధవారం
11-09-2024




# కటకానిపల్లె గ్రామంలో ఈ పంట నమోదును తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి



**పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 10.**

పెద్ద దోర్నాల మండలం కటకానిపల్లె గ్రామంలో ఈ పంట నమోదును మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మంగళవారంతనిఖీ చేశారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఖరీఫ్2024 సంవత్సరమునకు సంబంధించిన ఈ పంట నమోదు ఈనెల15 వ తేదీలోప ల రైతులు సాగు చేసిన పంటను, ఈ పంట యాప్ నందు నమోదుచేసుకోవాలని, రైతులకుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో వి హెచ్ ఏ.శ్వేత, గ్రామ సర్వేయర్,వ్యవసాయ శాఖ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్షాల వలన నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి: ఏఐకేఎంఎస్




**ఎమ్మిగనూరు నీలగిరి వార్త (10 సెప్టెంబర్)**

ఎమ్మిగనూరు పట్టణం అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అందించాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న డిమాండ్ చేశారు.పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 రోజులుగా కురుస్తున్న అధిక వర్షపాతం వల్ల ఎమ్మిగనూరు మండలంలోని రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రధానంగా పత్తి పంటను వేసిన రైతులు అధిక వర్షాల వల్ల పత్తి కాయలు నేలరాలి,తీవ్రనష్టం రావడంతో రైతుల ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు.ఉల్లి పంట పూర్తి స్థాయిలో మొత్తం నష్టం జరిగింది. దీంతో ఉల్లిపంట రైతులకు ఎకరానికి 75 వేల రూపాయలు పెట్టుబడి పెట్టినప్పటికీ తీవ్ర నష్టం జరగడంతో రైతులు రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. వీరితోపాటు టమోటా,మిరప,కొర్ర,సజ్జలు వేసిన రైతుకుడా నష్టపోయినట్లు తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సర్వే నిర్వహించి నష్టపోయిన రైతులకు ఎకరానికి లక్ష రూపాయలు పంట నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐ. ఎఫ్టియు నాయకులు బాలరాజు,బాబు, ఏఐకేఎంఎస్ నాయకులు తిమ్మప్ప,సురేష్, నరసిం హులు, ఈరన్న, రామాంజనేయులు, రాజు,బడే సాబ్ మరియు తదితర రైతులు పాల్గొన్నారు.

# కామారెడ్డి కలెక్టరేట్లో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ అని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఆవరణలో మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐలమ్మ ధైర్యసాహసాలు, చైతన్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా ఉంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సింధు శర్మ, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, వసతి గృహం సంక్షేమ అధికారులు చక్రధర్, సతీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కుర్రె శ్రీనివాస్ సేవలు ఆమోగం: బిసి నాయకులు



**నీలగిరి వార్త ప్రతినిధి ఆదిలాబాద్ అనిల్ భగత్ :**

జాతీయ బిసి సంక్షేమ సంఘం మందమర్రి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పట్టణానికి చెందిన కుర్రె శ్రీనివాస్ ను నియమించారు. సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రమోహన్ గౌడ్ నియామకపత్రాన్ని ప్రెస్ క్లబ్ వేదికగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా చంద్ర మోహన్ మాట్లాడుతూ జాతీయ బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ నియమితులైన కుర్రె శ్రీనివాస్ గత ఐదు సంవత్సరాలుగా సంఘం బలోపేతానికి ఎంతో కృషి చేశారని అన్నారు. సామాజిక సేవికుడిగా సేవా కార్యక్రమాలు కార్యక్రమాలు చేస్తూ అందరి ఆశీస్సులు పొందారని అన్నారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం సమస్యలను పరిష్కరిస్తూ పెద్దల దృష్టికి తీసుకవేల్లెందుకు బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.

# లింగంపేట్ గురుకుల విద్యాలయాన్ని కామారెడ్డికి తరలించాలి

**తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ మరియు కలెక్టర్ గారికి వినతి పత్రం**








**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

లింగంపేట్ మండల కేంద్రానికి సంబంధించిన ఎస్సీ గురుకుల బాలికల విద్యాలయాన్ని కామారెడ్డికి తరలించడంతో విద్యార్థుల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయంపై.. ఈ సందర్భంగా భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జీవీఎం విట్టల్ మాట్లాడుతూ లింగంపేట్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయవలసిన ఎస్సీ గురుకుల బాలికల విద్యాలయాన్ని గతంలో అధికారులు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి ప్రాతం లోని ఆర్య క్షత్రియ సంఘం భవనం పక్కన గల భవనంలోకి మార్చడం జరిగింది. ఆ భవనంలో సరైన గదులు లేకపోవడం విద్యార్థులకు ఆడుకోవడానికి ఎలాంటి ఆటస్థలం సెంటు భూమి లేకపోవడం, వాటర్ సమస్య ( విద్యార్థులు కొన్ని రోజులు స్నానం) చేయకపోవడం.,మరుగుదొడ్ల ,వర్షం పడితే కిటికీలోంచి వాటర్ రావడం,బట్టలు అరబెట్టడానికి స్థలం లేకపోవడం పలు సమస్యలతో విద్యార్థులు తీవ్ర మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారు.ఆ భవనంలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు లేవన్నారు. కావున ఈ యొక్క బాలికల విద్యాలయాన్ని లింగంపేట్ మండల కేంద్రంలోని తరలించాలని కోరడం జరిగింది. ఎస్సీ ఎస్టీ కమిషన్ కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

# హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం, ర్యాలి, 5 కె రన్ నిర్వహణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ , కామారెడ్డి జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం, కామారెడ్డి ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో మంగళ వారం రోజున బిక్నూర్ తెలంగాణ విశ్వవిద్యాలయం సౌత్ క్యాంపస్ ప్రాంగణంలో హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం, ర్యాలి లతో పాటు 5%ఖ% పందెం పోటీలు నిర్వహించారు, 5%ఎ% పరుగు పందెం పోటీలలో విద్యార్థిని విద్యార్థులకు వేరువేరుగా నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థుల విభాగంలో సౌత్ క్యాంపస్ కు చెందిన హరి కార్తీక్ ప్రథమ, నవీన్ ద్వితీయ, ఎస్ ఆర్ కే కళాశాలకు చెందిన సంగమేశ్వర్ తృతీయ, విద్యార్థినుల విభాగంలో కామారెడ్డి డిగ్రీ కాలేజీకి చెందిన జే. సౌమ్య ప్రథమ, ఎం




అంజలి ద్వితీయ, సౌత్ క్యాంపస్ కు చెందిన కె సాత్విక తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి డా. అంజయ్య, డా. హరిత లు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డా. సబిత, డా. యాదాద్రి,



డా. రమాదేవి, డా. నర్సయ్య, దిలీప్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అకౌంటెంట్ ఏ.మహేష్, వై ఆర్ జి కే డిఆర్పి గర్దాసు సుధాకర్, లింకు వర్కర్లు శివరాం, బాల్ కిషన్, వర్డు కమ్యూనిటీ కో ఆర్డినేటర్ ప్రవీణ, శ్రీ విద్య తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనుల బిల్లుల పరిశీలన

**పూర్తి చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రత్యేక అధికారులను ఆదేశించారు**







**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన పనుల రికార్డుల పరిశీలనను ప్రత్యేక అధికారులు కలెక్టర్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద 924 పాఠశాలలు ఎంపిక చేయడం జరిగిందని, ఇప్పటికే 450 పాఠశాలకు సంబంధించి చెల్లింపులు చేయడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా పాఠశాల భవనాల మరమ్మత్తులు, త్రాగునీరు, విద్యుత్ , మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించిన పనుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారుల సూచించారు. రికార్డుల పరిశీలన ప్రక్రియను పూర్తి చేసినట్లయితే పాఠశాలల్లో చేపట్టిన పనులకు త్వరలోనే చెల్లింపుల ప్రక్రియ చేపట్టేందుకు వీలుగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా ఎంబి (మెజర్మెంట్ బుక్) రికార్డుల ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డీఈఓ రేణుకా దేవి, అమ్మ ఆదర్శ పాఠశాల ప్రత్యేక అధికారులు, ఇంజనీర్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు బాధ్యతలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా మహిళా సమాఖ్య సభ్యులకు సూచించారు**





**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

మంగళవారం కలెక్టరేట్ ఆవరణలోని స్త్రీ శక్తి భవన్ లో పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులు, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులు, వరి ధాన్యం సేకరణ కేంద్రాల్ల చెల్లింపు ల విషయంపై జిల్లా మహిళా సమైక్య సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల సభ్యులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ, స్థానిక సంస్థలతో పాటు ఆదర్శ పాఠశాలల నిర్వహణ మెరుగుపరచాలని ఉద్దేశంతో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం గ్రామీణ పాఠశాలకు పంచాయతీరాజ్ శాఖ పట్టణ పాఠశాలకు మున్సిపల్ పరిపాలన శాఖకు బాధ్యతలు అప్పగించడంతో పాఠశాల ఆవరణలో మరుగుదొడ్ల నిర్వహణ, మొక్కలకు నీరు పెట్టడం సమస్యగా మారిందని ఆయన అన్నారు. పాఠశాల పారిశుధ్యం పై అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి పాఠశాలల నిర్వహణ బాధ్యతను అప్పగించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని, దీనికి పాఠశాల కమిటీలు, ప్రధానోపాధ్యాయుల సమన్వయంతో గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలు పాఠశాల నిర్వహణ బాధ్యతలను తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను బట్టి ప్రతినెల 3 వేల నుండి 20 వేల రూపాయల వరకు పాఠశాలల నిర్వహణ నిమిత్తం చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో మంజూరైన అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన పనులకు పూర్తి చెల్లింపులు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పనులు పూర్తి అయ్యి, ఎంబి (మెజర్మెంట్ బుక్) రికార్డు పూర్తయిన వారికి తప్పనిసరిగా చెల్లింపులు చేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. జిల్లాలో 2021 రబీ నుండి 5 సీజన్లుగా వరి ధాన్యం సేకరణ కేంద్రాలను నిర్వహించిన మహిళా సంఘాలకు రావలసిన సర్వీస్ ఛార్జీలకు (కమిషన్) సంబంధించి 2 కోట్ల 47 లక్షల రూపాయలను మంజూరు కావడం జరిగిందని, వీటిని మహిళా సంఘాలకు చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించడం జరుగుతుందని, ఆసక్తిగల మహిళలు సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, ఏపిడి సరోజ, డిపిఎం రామమూర్తి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అలవేలు తో పాటు వివిధ మండలాల మహిళా సమాఖ్య సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీచే ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్న వినయ పాటిల్



**జహీరాబాద్ నీలగిరి వార్త 10:**
జహీరాబాద్ మండలం అల్గోల్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వినయ పాటిల్ కు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ వారు ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డును అందజేశారు. రెడ్ క్రాస్ హైదరాబాద్ డిస్టిక్ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం సోమవారం ఆర్ బీ వి ఆర్ ఆర్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల నారాయణ గూడలో నిర్వహించిన కార్యక్రమంలో వినయా పాటిల్ అవార్డును అందుకున్నారు. ప్రాథమిక విద్యా రంగం బలోపేతానికివిశేష కృషి చేస్తున్న ఉపాధ్యాయురాలు వినయ పాటిల్ కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంతో ఎంఎల్సి శ్రీ ఏవి ఎన్ రెడ్డి ,తెలంగాణ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం చేతుల మీదుగా పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సెమినా మిస్ ఇండియా 2024 సూర్య రేవతి, మాజీ రెడ్ క్రాస్ తెలంగాణ చైర్మన్ దేశ ప్రకాష్ రెడ్డి ల తో పాటు రేడ్ క్రాస్ సొసైటీ ,సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మతులు చేయండి



**జహీరాబాద్ నీలగిరి వార్త 10:**
జహీరాబాద్ నియోజకవర్గంలో గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు శేఖపుర్ గ్రామం ప్రధాన రోడ్డు మార్గం తీవ్రంగా చెడిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని శేఖపుర్ గ్రామస్తులు మాజి సర్పంచ్ చిన్న రెడ్డి పటేల్ ,అజిం పటేల్ లు శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి అధికారులతో మాట్లాడి వెంటనే రోడ్డు మరమ్మతులు చేసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

## ప్రైవేట్ ఆస్పత్రుల్లో డాక్టర్లు, ఫీజుల వివరాలు ప్రదర్శించాలి



**జహీరాబాద్ నీలగిరి వార్త 10:**
సంగారెడ్డి జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆస్పత్రుల్లో డాక్టర్లు, ఫీజుల వివరాలను నోటీసు బోర్డుపై ప్రదర్శించాలని సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి మంగళవారం పేర్కొన్నారు. ఫైర్ సేఫ్టీ సిస్టం కూడా తప్పని సరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లా వైద్యాధికారి ఆధ్వర్యం లో బృందాలు ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీలు చేస్తున్నాయని చెప్పారు.

## మల్లికార్జున స్వామి పల్లకి సేవలో పాల్గొన్న వై.నరోత్తం



**జహీరాబాద్:**
మొగుడంపల్లి మండలం ధనసిరిలో నేడు జరిగిన శ్రీ మల్లికార్జున స్వామి వారి ఉత్సవాల సందర్భంగా టిఎస్ఎస్సిసిడిసి మాజీ చైర్మన్ వై.నరోత్తం పాల్గొన్నారు. అనంతరం మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని స్వామి వారి పల్లకి సేవ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ ఉత్సవాల్లో మాజీ సర్పంచ్ శంకర్, జి.నర్సింహ, వై. తరుణ్, కుప్పన్న పాటిల్, వినాయక్ రెడ్డి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానంలో మాజీ మున్సిపల్ చైర్మన్



**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**
ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని గాంధీ చౌక్ లో మంగళవారం బజరంగ్దళ్ మరియు హిందూ సేన ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మరియు ముదిరాజ్ సంఘం రాష్ట్ర యువ నాయకులు జక్కుల సంతోష్ కుమార్ హాజరయ్యారు .ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అన్ని దానాల్లో అన్నదానమే గొప్పది

### కోహిర్ సబ్ ఇన్స్ పెక్టర్ సతీష్



**జహీరాబాద్ నీలగిరి వార్త 10:**
అన్ని దానాల్లో అన్నదానం గొప్పదని, ఏ దేవుడైన ఆకలితో ఉన్నవారి కడుపును నింపినవారికి పుణ్యం ప్రసాదించి సంపాదనను అధికం అవ్వడానికి తోడ్పడుతుందని, నిత్యా అన్నదానం చేసిన వారు మంచి స్థాయిలో ఉంటారని కోహిర్ సబ్ ఇన్స్ పెక్టర్ సతీష్ అన్నారు. సంగరెడ్డి జిల్లా నియోజకవర్గం కోహిర్ మండలంలోని మనియార్పల్లి తాండలో ఐఎన్టియుసి (ఎఫ్) నియోజకవర్గ పఅధ్యక్షులు బి.రాజ్ కుమార్ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగ సందర్భంలో తాండవాసులకు అందరికీ అన్నదాన కార్యక్రమం గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించడం జరిగింది. బ్యాగారి రాజ్ కుమార్ ఆహ్వానం మేరకు కోహిర్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్, కుంచారం సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ నాయక్ పాల్గొని వినాయకున్ని దర్శించుకున్నారు. అనంతరం వారికి రాజ్ కుమార్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కుంచావరం సబ్ ఇన్స్ పెక్టర్ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టే రాజ్ కుమార్ చొరవ అభినందనీయం అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చించోల్లి జనరల్ సెక్రెటరీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జనార్ధన్ మడుగు, మాజీ ఉప సర్పంచ్ పాండు నాయక్, మాజీ స్కూల్ చైర్మన్ ఫకీర్ భాష, డీలర్ శ్రీనివాస్, అనంత సత్యనారాయణ రెడ్డి, సయ్యద్ గఫార్, సెక్యారా నాయక్, గోపాల్ నాయక్, ప్రవీణ్, చందర్ నాయక్, దేవదాస్ నాయక్, బి యాదగిరి, బి కాంతారావు, నర్సింలు నాయక్, సూర్య నాయక్, బి శ్రీనివాస్, ప్రేమ్ నాయక్, వినోద్ నాయక్, సుభాష్ నాయక్, తాండవాసులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం చెల్లించాలి

### భారీ వర్షాలకు పాడైపోయిన రోడ్లు, కూలిపోయిన బ్రిడ్జిలు పునరుద్ధరించాలి. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు డిమాండ్





**జహీరాబాద్ నీలగిరి వార్త 10:**
సంగారెడ్డి జిల్లా నాల్కల్ మండలంలో పర్యటించి ఇటీవల భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ పరిశీలించారు. ఈ సందర్బంగా జహీరాబాద్ నియోజకవర్గంలో భారీ వర్షాల కారణంగా నాల్కల్ మండలంలోని రాఘవపూర్, చాల్కి, చీకుర్తి గ్రామాలలో ఎమ్మెల్యే మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, జహీరాబాద్ అగ్రికల్చర్ ఎడి బిక్షపతి అగ్రికల్చర్ ఏవో లతో కలిసి నేరుగా రైతుల పంట పొలాలకు వెళ్లి రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకొన్నారు. ఈ సదర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ మాట్లాడుతు ఈ వర్షాల వలన రైతులకు చేతికి వచ్చిన పంటలు కంది, పెసరి, మొక్కజొన్న చెరుకు, అల్లం పంటలు నీట మునిగాయని తెలిపారు. తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పుడు మాట్లాడిన మాది రైతు ప్రభుత్వం అని వాళ్ళకి ఎల్లాంటి కష్టం వచ్చిన నష్టం వచ్చిన రైతులకు ఎల్లప్పుడు అండగా మా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని మాటల తుటలు చెప్పడం తప్ప ఇప్పటి వరకు రైతులకు ఏ ఒక్క లాభం అయితే చేయలేదని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఇంచార్జి మంత్రి దామోదర్ వచ్చి రైతులతో మాట్లాడి వారి పంట నష్టానికి వెంటనే నష్ట పరిహారం చెల్లించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా ఈ భారీ వర్షాలకు పాడైపోయిన రోడ్లు, కూలిపోయిన బ్రిడ్జిలు త్వరతగతిన ప్రభుత్వం స్పందించి పునరుద్ధరించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, సుధాకర్ రెడ్డి, భూమ్ రెడ్డి, మొహమ్మద్ అలి, అశోక్ యాదవ్, ఖైరాత్ పటేల్, మోహన్ రెడ్డి, ఉమేష్ పటేల్, ఆనంద్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# తన చిన్ననాటి స్నేహితులతో కలిసి ఘనంగా జన్మదిన వేడుకలు

### ధారూర్ మండల బిజెపి సీనియర్ నాయకులు పోలీస్ శ్రీనివాస్ రెడ్డికి





**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయుటకు అహర్నిశలు కృషి చేసిన పోలీస్ శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు అని కెరెల్లి గ్రామ మిత్ర బృందం తెలిపారు. మంగళవారం ధారూర్ మండల పరిధిలోని కెరెల్లి గ్రామంలో బిజెపి సీనియర్ నాయకుడు పోలీస్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను మిత్ర బృందం బంధువర్గం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ పోలీస్ శ్రీనివాస్ రెడ్డి అష్టైశ్వర్యాలతో సిరిసంపదలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు భారతీయ జనతా పార్టీలో దినదినాభివృద్ధి చెందుతూ ఉన్నత రాజకీయ పదవులను చేపట్టాలని వారు కోరుకున్నారు ఒక సామాన్య కార్యకర్తగా పార్టీకి సేవ చేసిన వ్యక్తిని అధిష్టానం తప్పనిసరిగా గుర్తించి గురుతల బాధ్యతలు అప్పగిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు రాబోవు ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు విశ్వసనీయంగా కృషి చేయాలని వారు సూచించారు. పోలీస్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలలో మంగమ్మోల్ల రామకృష్ణారెడ్డి, మంగమోల్ల వెంకటరామిరెడ్డి, సక్కీల యాదయ్య, మెతుకు సాయిలు,, బాపనోళ్ళ బలవంత్ రెడ్డి, భానూరి అనిల్, శేఖర్ ,జిల్లాపాటి కృష్ణారెడ్డి మల్రెడ్డిపల్లి యాదవ రెడ్డి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రుద్రవరం సబ్ సెంటర్‌లో టిబి వ్యాధి రహిత జిల్లాగా అవగాహన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



వేములవాడ మండలం హన్మాజీపేట పిహెచ్ సి పరిధిలోని రుద్రవరం సబ్ సెంటర్ టిబి అలర్ట్ ఇండియా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి డి శ్రీనివాస్ మరియు వేములవాడ నోడల్ సుప్రవైసర్ గంగరాజు రుద్రవరం సబ్ సెంటర్ విజిట్ చేసి టిబి వ్యాధి లక్షణాలు మరియు దాని నిర్మూలన కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు మరియు టిబి వ్యాధి రహిత రాజన్న సిరిసిల్ల జిల్లాను చేయుటకు టిబి కంప్యాన్ ఎంపిక చేసి వారి ద్వారా టిబి అవగాహన సదస్సు ను నిర్వహించి ప్రజలను చైతన్యపరిచి టిబి వ్యాధి నిర్మలనే లక్ష్యంగా తీసుకొనే చర్యలను సబ్ సెంటర్ ఏం.వి.హెచ్.పి మరియు ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలకు వివరించడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు సంధ్య మేరీ పద్మజారాణి ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను కలిసిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు నాయకులు



**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**
కామారెడ్డి జిల్లాకు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వచ్చిన సందర్భంగా ఎల్లారెడ్డి అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ కమిటీ కామారెడ్డి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వారిని కలవడం జరిగింది ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్ష నాయకులను ఆయన అభినందించారు అంతేకాకుండా ఎస్సీ ఎస్టీల సమస్యలను అన్నింటిని కూడా ఆయన దృష్టికి తీసుకెళ్లిన వాటిని నివృత్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారిని కలుసుకొని ఎస్సీ ఎస్టీల సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావడంలో జిల్లా అంబేద్కర్ యువజన సంఘం ఎల్లారెడ్డి.డివిజన్ నూతన కమిటీని పరిచయం చేయడం జరిగింది అని జిల్లా అంబేద్కర్ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ బిట్ల సురేందర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డివిజన్ అధ్యక్షులు మరులు సాయిబాబు ఉపాధ్యక్షులు సాయిలు లెగ్గాల రాజు భూపతి కొంగటి సంజీవులు ఎర్రోళ్ల ఎల్లు బాబు తదితరులు కలవడం జరిగింది.

## సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో షీటీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు



**నీలగిరి -సిద్దిపేట జిల్లా ప్రతినిధి:**
సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో షీ టీమ్ కంప్లైంట్ బాక్స్ మంగళవారం నాడు ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థినిలను ఎవరైనా అవహేళన చేసిన ఇబ్బందులకు గురిచేసిన ఒక చిట్టి రాసి అందులో వేయాలని మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ సూచించారు. చిట్టి రాసిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.బాక్స్ కు సంబంధించిన లాక్ అండ్కి షీటీమ్ బృందం వద్ద ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ఇబ్బందులకు గురి అయ్యే మహిళలు విద్యార్థినిలు బాలికలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సునీత మరియు అధ్యాపకులు కృష్ణయ్య, రజని, హరిబాబు, సిద్దిపేట షీటీమ్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## న్యాల్కల్ మండల నూతన ఎంపీడీఓగా రాజశేఖర్



**జహీరాబాద్ నీలగిరి వార్త 10:**
జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలానికి బదిలీ పై వచ్చిన రాజశేఖర్ మంగళవారం నూతన ఎంపీడీఓ గా బాధ్యతలు చేపట్టారు. కార్యాలయం సిబ్బంది ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.

## రేపటి భవిష్యత్ తరాలకు జెబి గ్రూప్ సంస్థ




**తుర్కయాంజల్ నీలగిరి వార్త (సెప్టెంబరు 10):**
జేబి ఇన్ ప్రా గ్రూప్ సంస్థ వారి సరికొత్త ప్రాజెక్ట్ తో ముందుకు వెళ్లుతుందని ఆ సంస్థ మేనేజర్ డైరెక్టర్ విజయ్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా నాదర్ గుల్ లో విశాలమైన ప్రదేశంలో సరికొత్త హంగులతో నూతన ప్రాజెక్టు ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ్ రెడ్డి మాట్లాడుతూ.. నూతనంగా 177 గజాలు,183 గజాలలో నిర్మిహిస్తున్న విల్లాస్ లు ,విల్లాస్ జోన్లుగా వేయడం జరుగుతుందని సామాన్య, మధ్యతరగతి, ప్రజలకు అందుబాటులో ధరలకే కేవలం రూ.30 లక్షల నుంచి 50 లక్షల బడ్జెట్‌లో విల్లాస్ ను నిర్మించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రారంభం మొదటి రోజు 40 నుంచి 50 ప్లాట్ బుక్ కావడం జరిగిందని తెలిపారు. మీరు ఒకసారి మా సైట్‌ను సందర్శించి మీకు నచ్చితే కొనుగోలు చేయమని చెప్పారు. మీరు కొనుగోలు చేసిన 5 సంవత్సరాల లోపే డభుల్ రేటు కావడం జరుగుతుందని తెలిపారు. మా ప్రాజెక్టు అతి సమీపంలో ఏరోస్పేస్, పాక్స్కాన్ వంటి ప్రముఖ దిగ్గజ కంపెనీలు ఉన్నాయని అన్నారు. ఈ అవకాశాన్ని ఒక సారి సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులుర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్

### గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి పట్టణంలోని మంగళవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమీపంలో ఉన్న శ్రీ చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా, పూలమాలవేసి నివాళులర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, తొలి భూ పోరాటానికి నాంది తెలంగాణ ఉద్యమ కరిగి వీరవనితగా ,ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ, అందుకు మా కాంగ్రెస్ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని, తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన ఐలమ్మ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నాం అని కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని చైర్పర్సన్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, గడ్డమీది రాని మహేష్, రజక సంఘం అధ్యక్షులు నర్సల్ల మహేష్, ఉపాధ్యక్షులు రాజు, ఇస్త్రీ మహేష్, నరేష్, చౌదరి అశోక్,గంగ ప్రసాద్, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత



ముదిగొండ నీలగిరి ప్రతినిధి సెప్టెంబర్ 10

బాణాపురం తండాలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును తేజావత్ అచ్చమ్మ చెక్కును బాణాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరికంటి వెంకటేశ్వర్లు ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులుమండల మొదటి జోన్ ఇన్చార్జి భూక్యా ధర్మ నాయక్ మరియు గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తేజవాత్ సూర్యం బానోతు మల్లయ్య,భూక్యా బాలాజీ,భూక్య గోపి,తదితరులు అందించినారు.

# తహాశీల్దార్ కార్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు





ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 10.

ముదిగొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను తహశీల్దార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..రెవిన్యూ సిబ్బందితో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన తహశీల్దార్ సునిత ఎల్జిబెత్.. ఈ సందర్భంగా తహశీల్దార్ సునిత మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం రజాకార్లను ఎదిరించి పోరాడి వీరనారి చాకలి ఐలమ్మ అని సాయుధ పోరాటంలో ఆమె చూపిన తెగువని కొనియాడారు..ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తిప్పర్తి సురేష్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండల పరిధిలోని తెలుగు పల్లి గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,అందరి అభిమాన నాయకులు తిప్పార్తి సురేష్ రెడ్డి కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై తిప్పార్తి సురేష్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించి,కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి వారి సేవలను కొనియడిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ .ఈ కార్యక్రమంలో పలు మండల పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి,లోకసాని కృష్ణయ్య, నాగభూషణం, వేమన్ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజి ఎంపీపీలు జాని యాదవ్,భవాని పవన్ కుమార్,పార్వతి చందు నాయక్,బిక్కు నాయక్, రేఖ శ్రీదర్ రెడ్డి,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్లు సంజీవ రెడ్డి, ముక్కమల్ల వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, పిఎసిఎస్ చైర్మన్లు జాలె నర్సింహా రెడ్డి,శ్రీశైలం యాదవ్, వేణుదర్ రెడ్డి, సీనియర్ నాయకులు నాయిని మాధవ రెడ్డి, రూక్మ రెడ్డి, దేవేందర్ నాయక్, తెలుగు వెల్లి మాజీ ఎంపీటీసీ ఏకుల వెంకటయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు రాంసింగ్ నాయక్,కిన్నెర హరికృష్ణ,గ్రామ నాయకులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ చేతుల మీదుగా సభ్యత్వం నమోదును తీసుకున్న జిల్లా కోఆర్డినేటర్ వడ్ల నందు




నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

మెదక్ ఎంపీ రఘునందన్ రావు చేతుల మీదుగా మొదటిసారి బీజేపీ పార్టీ సభ్యత్వం తీసుకున్న వడ్ల నందు వికారాబాద్ నియోజకవర్గ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకునేలా ప్రణాళికతో పనిచేయాలని ఉద్యమకారులకు కచ్చితంగా గుర్తిపు బీజేపీ పార్టీ ఇస్తుందన్నారు. ఉద్యమంలో పనిచేసిన వారికి ఉన్నతమైన స్థానాన్ని కల్పించే మంచి వేదిక బిజెపి పార్టీ అని, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నారని కితాబు పలికారు.

# మహిళా సాధికారతకు మహిళలే కృషి చేయాలి

## పలువురు వక్తల పిలుపు






ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 10 :

సమాజంలోని అసమానతలు , రుగ్మతలు తొలగిపోవాలంటే మహిళా సాధికారత అవసరమని ఆ మహిళా సాధికారతకు మహిళ లే ముందుకు వచ్చి కృషి చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక టీటీడీసీ భవనంలో తెలంగాణ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ వర్ధంతి ని పురస్కరించుకొని , వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు త్రివేణి అధ్యక్షతన మహిళా రిజర్వేషన్లు బీసీ మహిళా కోటా అంశంపై జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో పలువురు వక్తలు పాల్గొని ప్రసంగించారు. తొలుత దివంగత నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో మొదట ప్రముఖ ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ గ్రీష్మ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం మహిళలకు ప్రకటించిన రిజర్వేషన్లను త్వరితగతిన అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలలో బీసీ మహిళల శాతాన్ని బట్టి రిజర్వేషన్లను పెంచాలని సూచించారు. ఇటీవల మహిళ వైద్యురాలిపై జరిగిన అత్యాచారాన్ని తీవ్రంగా మహిళలు ముందుకు వచ్చి వీటిపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.బీసీ మహిళ రాజకీయ రిజర్వేషన్ వేదిక అధ్యక్షురాలు, రచయిత్రి దాసోజు లలిత మాట్లాడుతూ జనాభాలో అత్యధిక శాతంగా ఉన్న బీసీ బీసీ మహిళల కు చట్టసభలలో సముచిత ప్రాధాన్యత , సాధికారత లభించాలంటే ప్రస్తుతం మహిళలకు ప్రకటించిన 33% రిజర్వేషన్లు సరిపోవని , వారి జనాభా బట్టి , రిజర్వేషన్లను 60 శాతం వరకు పెంపొదించి , అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ముస్లిం మహిళలు తమ సాధికారత కోసం తామే ముందుకు వచ్చి , కృషి చేయాలని పిలుపునిచ్చారు. విసికే పార్టీ తెలంగాణ అధ్యక్షులు డాక్టర్ జిలకర శ్రీనివాస్ మాట్లాడుతూ భూమికోసం ,భుక్తి కోసం , వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి , తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో తమ సాధికారతకు తమ రిజర్వేషన్ల సాధనకు సమాజంలోని అసమానతల నిర్మూలనకు మహిళలు తమ పోరాట పటిమను ప్రదర్శించాలని , ప్రస్తుతం ఆ పోరాటానికి సమయం ఆసన్నమైందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలు సంఘటితంగా ఈ దేశంలో ఉద్యమాలు నిర్మిస్తూ పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. బీసీ మహిళ రాజకీయ రిజర్వేషన్ల వేదిక లీగల్ అడ్వైజర్ , అడ్వకేట్ లక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత పురుషాధిక్యత సమాజంలో స్త్రీ ,పురుష వివక్షతలు సహజమని , ఈ వివక్షత కారణంగా మహిళలపై వేధింపులు, అత్యాచారాలు , హత్యలు జరగటం సాధారణ అంశంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా సాగుతున్న ఈ వివక్ష లు , అసమానతల కు కారణం మనువాదమేనని పేర్కొన్నారు. మనువాద కారణంగా దెబ్బతింటున్న మహిళ ఐక్యత అనే విషయాన్ని గమనించి , మహిళలు తమ సాధికారతకు తామే కృషి చేయాలని పిలుపునిచ్చారు. వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి మాట్లాడుతూ మండలాలలో , నియోజకవర్గం కేంద్రాలలో ఇలాంటి సదస్సులు నిర్వహిస్తూ అక్కడి మహిళలను అవగాహన కలిగించడంతోపాటు వారిని చైతన్య పరచాలని , స్థానిక సంస్థలలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలు అధిక సంఖ్యలో ఎన్నిక అయ్యేవిధంగా, మహిళా రిజర్వేషన్ల లో ఈ సామాజిక వర్గాల మహిళలకు ప్రత్యేక కోటా కోసం సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమితి గౌరవ అధ్యక్షురాలు షేక్. నజీమా మాట్లాడుతూ మహిళ సాధికారత తోనే మహిళల హక్కులు నెరవేరుతాయని , ఆ హక్కుల సాధనకు మహిళలు ముందుకు వచ్చి ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సామాజిక కార్యకర్త , రిటైర్డ్ సీఐ పుల్లూరి నాగయ్య , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బాణోతు బద్రు నాయక్ , జర్నలిస్టు శ్రీదేవి , సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు త్రివేణి , వేదాంత మౌర్య , రాకేష్ తదితరులు ప్రసంగించగా వీర నారీమణుల ఆశయ సాధన సమితి , బీసీ మహిళ రాజకీయ రిజర్వేషన్ల వేదిక ఆధ్వర్యంలో జరిగిన సదస్సుకు ముందు మహిళలు నిర్వహించిన ర్యాలీ , సదస్సు సందర్భంగా పక్రుద్దీన్ బృందం ఆలపించిన గేయాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బీసీ నాయకురాలు మారోజు స్రృజన , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక , వీర నారీమణుల ఆశయ సాధన సమితి నాయకులు కిరణ్మయిమై , విజయ్ , రవీందర్ నాయక్ , శ్రీలత , మిగడ రామారావు, చందు, దామల్ల జయ, లలిత , రవి , గోపి, వీరన్న నాయక్ , శ్రీనివాస్ నాయక్ , లక్ష్మణ్ ,మాధవి , ప్రమీల ,నాగేందర్ , అరుణ తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు బాధితులకు అన్నదానం

## మాధవ సేవా సమితి, సమరసతా వేదిక ఆధ్వర్యంలో మౌంట్ ఫోర్ట్ పాఠశాల, ఆదిత్య ఫౌండేషన్ సహకారంతో



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 10:

మాధవ సేవా సమితి, సామాజిక సమరసతా సంయుక్త ఆధ్వర్యంలో కాల్వ ఒడ్డు ప్రాంతంలోని వెంకటేశ్వర నగర్ లో వరద ముంపు బాధితులకు మంగళవారం అన్నదానం చేశారు. మౌంట్ ఫోర్ట్ పాఠశాల, బ్రాహ్మణపల్లి శివాలయం బజార్ ఆదిత్య ఫౌండేషన్ సహకారంతో భోజన కార్యక్రమాలకు ఆర్థికంగా సహకరించారు. దాదాపు 500 మంది వరద ముంపు బాధితులకు అన్నదానం చేశారు .ఈ కార్యక్రమంలో సామాజిక సమరసతా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర జైపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి కోటిరెడ్డి, ఎలమందల మధు, జిల్లా గౌరవ సలహాదారులు, భువన విజయం సాహిత్య వేదిక ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేంకట రాణా ప్రతాప్, జిల్లా టిటిడి ధర్మ ప్రచార పరిషత్ కోఆర్డినేటర్ కర్నాటి రామకృష్ణారెడ్డి, సివిల్ కాంట్రాక్టర్ నామసాని మనోజ్ కుమార్, ఆదిత్య ఫౌండేషన్ పబ్బరాజు అచ్యుత రామారావు, సామాజిక కార్యకర్తలు దొండపాటి శ్రీనివాసరావు, నరసయ్య, నవీన్, మురళి, సత్యనారాయణరెడ్డి, అమ్మబడి సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రత్న మహర్షి మేళ్లచెరువు బాబు, తమ్మినేని వెంకటేశ్వరరావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలపై దృష్టి పెట్టండి

## ఆరోగ్యానికి డోకా లేదు

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 10:

భారీ వర్షాలు, వరదల దృష్ట్యా ప్రజారోగ్యం విషయమై ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. జిల్లాలో ఏఎన్సి నమోదులు వంద శాతం చేపడుతూ, వారిని వైద్య, ఆరోగ్య శాఖచే నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలో వచ్చే 15 రోజుల్లో డెలివరీ అంచనా తేదీ వున్న గర్భిణీలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది గర్భిణులతో ప్రతిరోజూ టచ్ లో ఉండి, వారి ఆరోగ్య విషయమై సలహాలు సూచనలు చేస్తూ, సాధారణ ప్రసవానికి చేపట్టాల్సిన చర్యలపై వారికి అవగాహన కల్పించి, చైతన్యం తెచ్చుట జరుగుచున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలో వచ్చే 15 రోజుల్లో 444 మంది గర్భిణుల డెలివరీ అంచనాలున్నట్లు గుర్తించి, వారిపట్ల ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రస్తుత వరదల సందర్భంలో ఈ గర్భిణీల్లో 7 మంది డెలివరీలు జరిగాయన్నారు. ఇట్టి వారిని వైద్య, ఆరోగ్య సిబ్బంది 108, 104 వాహనాల్లో ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి ప్రసవాలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. అంచనా డెలివరీ తేదీ ఉన్న గర్భిణీలు సమయానుసారంగా వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది సలహాలు, సూచనలు పాటించాలని ఆయన అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 896 వైద్య బృందాలతో 2,96,642 కుటుంబాలను సందర్శించి, 10,45,774 మంది ఆరోగ్య సర్వే చేశామన్నారు. ఇందులో 9,299 మందికి జ్వరం, 379 మందికి డయేరియా ఉన్నవారికి చికిత్స అందించామన్నారు. 65,832 మందికి మందులు అందించినట్లు, 510 మందికి మెరుగైన చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు ఆయన తెలిపారు. భారీ వర్షాలు, వరదల దృష్ట్యా ప్రత్యేక వైద్య శిబిరాలు, ప్రభావిత ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తూ, నిరంతరం అందుబాటులో ఉంటూ, మెరుగైన సేవలు అందిస్తున్న వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

# కొండలరావు నగర్‌లోని గణపతికి ఘనంగా పూజలు

## నాలుగవ రోజు పూజలు అందుకున్న గణపతి

## భక్తులకు అన్నదానం

## మండపం వద్ద గణేష్ ని దర్శించుకుంటున్న భక్తులు

## మహిళల కోలాటాలు భజనలు

## ఆకట్టుకుంటున్న సంస్కృతిక కార్యక్రమాలు







దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని కొండలరావు నగర్‌లో ప్రతిష్ఠిం చినటువంటి విఘ్నేశ్వరుని వద్ద సోమవారం నాలుగవ రోజు వాంకునవత్ జ్యోతి సుభాష్ నాయక్ భూష రాజు అలివేలు వెం కటయ్య, దంపతులు, విఘ్నేశ్వరునికి మండప పురోహితుడు గంప శశి కుమార్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ధనధాన్యాలు విద్యా ప్రాప్తిరస్తు కలిగించాలని భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. గణపతి పూజ చేసిన ప్రతి ఒక్కరికి అన్ని రకాలుగా శుభాలు జరుగుతాయని తెలిపారు. భక్తులకు ప్రజలకు అనం తరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కేతావత్ హనుమ నాయక్, వాంకునవత్ లిమ్యా నాయక్, కేతావత్ వనిపాల్ ,రాధాకృష్ణ, కేతవత్ మున్నా, వాంకునావత్ తౌర్య, నూతనగంటి రామలింగం, సముద్రాల శ్రీనివాస్, వెంకటయ్య ,ఈశ్వరయ్య, హరిలాల్ ,సుభాష్ ,మకట్లాల్, ,తదితరులు పాల్గొన్నారు.





ఉప్పల్ రాఘవేంద్ర కాలనీ వెల్ఫేర్ అసో సియేషన్ అధ్వ ర్యములో జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈ రోజు హనుమాన్ చాలీసా పారా యణ ములో మరి యు మహా అన్నప్రసాదం వితరణ కార్యక్ర మములో మన ఉప్పల్ శ్రీను అన్న పాల్గొనడం జరిగింది.

# రాజన్నను దర్శించుకున్న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఈఓ భాస్కర్ రావు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం కి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఈఓ భాస్కర్ రావు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ఈరోజు కుటుంబ సమేతంగా రాజన్న దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వర్తించారు. అర్చకులు స్వామి వారి కళ్యాణమండపం లో ఈఓ దంపతులకు వేదోక్త ఆశీర్వచనం చేశారు ఆలయ పర్యవేక్షకులు ఈఓ కు శాలువా కప్పి లడ్డు ప్రసాదం అందజేసినారు వీరి వెంట ఆలయ ఏ ఈఓ లు గజేవెల్లి రమేష్ బాబు శ్రవణ్ లతో పాటుగా విప్ పిఏ గోలి శ్రీనివాస్ ప్రోటోకాల్ పర్యవేక్షకులు అశోక్ ఎడ్ల శివ ఉన్నారు.

# హైడ్రా నిబంధనలు నిరుపేద ప్రజలకేనా : డాక్టర్ చికోటి ప్రవీణ్ కుమార్



నీలగిరి వార్త హైదరాబాద్:

ప్రముఖ బిజెపి సీనియర్ నాయకులు ,ప్రముఖ హైందవ పోరాటయుధుడు, ప్రముఖ గోరక్షకులు, ప్రముఖ ఆధ్యాత్మిక సేవా తత్పరులు డాక్టర్ చికోటి ప్రవీణ్ కుమార్ ఈరోజు హైడ్రా గురించి మాట్లాడుతూ హైడ్రా నిబంధనలు నిరుపేదలకే వర్తిస్తాయా అందరికీ వర్తించేయా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నిం చారు. హైడ్రా నిబంధనల పేరుతో ఒకటి రెండు పెద్దలవి కూల్చి వేశారని . ఎక్కువ భాగం నిరుపేదలు మద్ద తరగతి వాళ్ళవి ఉన్నాయని డాక్టర్ చికోటి ప్రవీణ్ కుమార్ వాపోవడం జరిగింది. కొన్ని ప్రాంతాల్లో హైట్ రాత్రికి రాత్రే నిబంధనలకు విరుద్ధంగా నోటీసు కూడా ఇవ్వకుండా నిరుపేదల ఇల్లులు కూర్చడం దారుణమని చికోటి ప్రవీణ్ కుమార్ ఇది పద్ధతి కాదని తెలియజేయడం జరిగింది.

# పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌ను ఘనంగా సన్మానం చేసిన కాంగ్రెస్ అధ్యక్షుడు: కైలా శ్రీనివాసరావు



నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి:

హైదరాబాద్ లో నూతనంగా పీసీసీ అధ్యక్షులు గా నియామకం అయ్యిన ఎమ్మెల్సీ బొమ్మా మహేష్ కుమర్ గౌడ్ ను కలసి సన్మనినించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్ రాజ్ గారుమరియుకామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ మహేష్ కుమార్ గౌడ్ ను నియామకం చేసిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కు సోనియా గాంధీకి ,రాహుల్ గాంధీ కి,కేసి వేణుగోపాల్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకులందరికీ కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# శ్రీకృష్ణ పరివార్ కాలనీ దేవునిపల్లిలో గణపతి మండపం వద్ద కుంకు అర్చన కార్యక్రమం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా శ్రీకృష్ణ పరివార్ కాలని దేవునిపల్లి లో కుంకుమ అర్చనలు గణపతి నవరాత్రుల సందర్భంగా నాలుగవ రోజు కృష్ణ పరివార్ కాలనీ దేవునిపల్లి లో మహిళలు కుంకుమ అర్చన నిర్వహించారు. ఈ కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చారణాల మధ్య ఘనంగా నిర్వహించారు. గణపతి నవరాత్రులల్లో సందర్భంగా ప్రతిరోజు మండపాల వద్ద వివిధ రూపాలలో అలంకరణలో చేపట్టడంతో పాటు పూజా కార్యక్రమాలు భజన కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గణేష్ మండపాల నిర్వాహకులు మహిళలు భక్తులు చిన్నారులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని విద్యుత్ భవాని గణనాథుని ఆధ్వర్యంలో టీజీ ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఇంజనీర్స్ రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గణనాయతునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో విద్యుత్ జేఏసీ నాయకులు అధికారులు, విద్యుత్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. అన్నదాన కార్యక్రమం సుమారు 400 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు విద్యుత్ ఉద్యోగులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ రమేష్ బాబు తో పాటు డి ఈ చక్రవర్తి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

: నీలగిరి వార్త :



ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్య నారాయణ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పోరాటం చేసినా వీర వనిత అని కొని యాడారు. భూ స్వామ్య లకు వ్యతిరేకంగా పోరాడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సామెల్, మాజీ ఏ ఎమ్ సి చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, మండల అధ్యక్షుడు కుర్మ సాయిబాబ, విద్యాసాగర్, అల్లం శ్రీను , కాంగ్రెస్ నాయకులు షెకెవత్ అలీ, రఫిక్,మల్లేష్, గఫర్, సతీష్, ప్రకాష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు..

# 24 గంటల్లో దొంగతనం కేసును చేధించిన పోలీసులు

## ఇద్దరు నిందుతులు అరెస్ట్ రిమాండ్‌కి తరలింపు

## 25 గ్రాముల బంగారం స్వాధీనం వివరాలు

## వెల్లడించిన వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మల్లారం గ్రామంలో ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామం రాజానగర్ కి చెందిన శ్రీరాముల శ్రీనివాస్ తన ఇంటి పునరుద్ధరణలో భాగంగాతన ఇంటికి కలర్ వేయడానికి వేములవాడ కు చెందిన ఇద్దరు వ్యక్తులు నందెల్లి అనిల్ కుమార్ సయ్యద్ అఫ్రోజ్ లను కలసి కలర్ వేయడానికి ఒప్పదం చేసుకొని గత నెలరోజులు గా ఇంటికి కలర్ వేస్తుండగా 8 వ తేదీన శ్రీనివాస్ తన భార్య కలిసి బెజ్జంకి వెళ్లి వచ్చేసరికి ఇంటిలో వున్న హ్యాండ్ బ్యాగ్ కనిపించలేదు అనుమానంతో ఇల్లు అంత వెతకగా బ్యాగ్ కనిపించలేదు బ్యాగ్ లో 25 గ్రాముల బంగారం ఎవరో గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్ళినట్టుగా గుర్తించి వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసివేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్ఐ మారుతి సిబ్బంది తో టీమ్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేయగా ఇంటికి కొద్దీ దూరంలో బ్యాగ్ కనిపించగా అట్టి బ్యాగ్ పై కలర్ మరకలు ఉండగా ఇల్లుకు కలర్ వేయడానికి వచ్చిన ఇద్దరు వ్యక్తులను రాజనగర్ వద్ద అదుపులోకి తీసుకొని విచారించగా అట్టి దొంగతనం తామే చేసినట్టుగా ఒప్పుకోగా వారి వద్ద నుండి 25గ్రాముల బం గారం సీజ్ చేసి వారిని ఈ రోజు రిమాండ్ కి తరలించడం జరిగింది తెలిపారు. 24 గంటల్లో దొంగతనం కేసును చేధించిన వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్ ఎస్.ఐ మారుతి సిబ్బంది తిరుపతి శంకర్ యాకూబ్ రాజశేఖర్ వెంకటేష్ లను ఏఎస్పీ అభినందించారు.

# దాతల సహకారంతో 1234 రోజులుగా అన్నదానం

## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1234 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున లక్ష్మీగణపతి కాంప్లెక్స్ రాజన్న మరియూ భీమేశ్వర ఆలయాల వద్ద ఉన్న పేదలకు మరియూ అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిం దని నేటి అన్నదాతలుగా మహమ్మద్ మెహ్రాజ్ కల్యాణి శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వర రావు ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివుడు దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర రామడుగు శిరీష సాయిచంద్ర రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందే వారు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ నాగుల చంద్రశేఖర్ చల్లా సత్తయ్య ప్రతాప నటరాజు మహమ్మద్ మెహ్రాజ్ మరియూ కుటుంబ సభ్యులు బట్టు వినోద్ నేరేళ్ళ కిష్టయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ రైట్స్ డే నీ ప్రతి గ్రామాలలో ప్రతి మాసం నిర్వహించాలి

## రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య










కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లాలోని అన్ని గ్రామాలలో సివిల్ రైట్స్ డే ప్రతీ మాసం నిర్వహించాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం రోజున ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో లాండ్ సర్వీసెస్, అట్రాసిటీ పైన కమిటీ సభ్యులతో కలిసి సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, గ్రామాల్లోని ప్రజలకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతీ మాసం చివరి రోజున సివిల్ రైట్స్ డే తప్పని సరిగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో జరిగిన ఎస్సీ,ఎస్టీ లపై జరుగుతున్న అట్రాసిటీ కేసులు, భూ సంబంధ కేసులు, సర్వీస్ మాటర్స్ లకు సంబంధించిన వాటిపై ఒక నెల లోపు పూర్తిచేసి నివేదికలు సమర్పించాలని తెలిపారు. రాష్ట్రం లోని అన్ని జిల్లాలకు కమిషన్ పర్యటిస్తున్నదని చెప్పారు. జిల్లా స్థాయి సమావేశ వివరాలను కమిషన్ కు తెలియపరచాలని పేర్కొన్నారు. కేసుల పూర్వాపరాలను పోలీసు అధికారులు పరిశీలించాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే అర్జీ దారులను గౌరవించి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. గురుకులాలను అధికారులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పర్యవేక్షించాలని చెప్పారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలకు సంబంధించిన వసతి గృహాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ ల రక్షణ కోసం కమిటీ పనిచేస్తున్నారని ఆయన వివరించారు. జిల్లాలో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమో దైన వారికి నిబంధనల ప్రకారం పరిహారం అందిస్తున్నామని తెలిపారు. భూములకు సంబంధించిన కేసులు పరిశీలి స్తున్నామని చెప్పారు. ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు పోలీస్ శాఖ ద్వారా నమోదైన కేసుల వివరాల ను వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరిగిన పలు కేసులకు సంబంధించి పలువురు జిల్లా స్థాయి కమిటీ సభ్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు కమిషన్ దృష్టికి పలు సమస్యలు విన్నవించారు. కమిషన్ సభ్యురాలు నీలా బాయి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు చదువు కోవడం ద్వారా చట్టాలు తెలుసుకోవచ్చని అన్నారు. కమిషన్ సభ్యుడు లక్ష్మి నారాయణ మాట్లాడుతూ, నిజమైన అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, సివిల్ రైట్స్ డే ప్రతీ మాసం నిర్వహించాలని అన్నారు. రాంబాబు నాయక్ మాట్లాడుతూ, షెడ్యూల్ కులాలు, తెగల సంక్షేమం కోసం కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, న్యాయం కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ అధికారిని రజిత, ఆర్డీవోలు రంగనాథరావు, ప్రభాకర్, డీఎస్పీలు శ్రీనివాసులు, సత్యనారాయణ, నాగేశ్వరరావు, వివిధ సంఘాల నాయకులు, కమిటీ సభ్యులు, పలువురు సమావేశంలో పాల్గొన్నారు.

# ధర్మారం ఎస్సీ హాస్టల్‌లో ఏఎస్సిడిఓ ఆకస్మిక తనిఖీ






నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం ఎస్సీ హాస్టల్ లో మంగళవారం రోజున ఆకస్మిక తనిఖీ నిర్వహించారు మరియు హాస్టల్ విద్యార్థులకు చెద్దర్లు బంకెట్లు ఇతర ఇతర వస్తువులు హాస్టల్ విద్యార్థులకు డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది మరియు హాస్టల్లో ఫుడ్ బాగుందా లేదని మరియు హాస్టల్లో ఏమన్నా సమస్యలు ఉన్నాయా ఉంటే మా దృష్టి తీసుకురావాలని ఏఎస్సిడిఓ విద్యార్థులకు తెలిపారు విద్యార్థులు అన్ని రకాలుగా బాగుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎస్సిడిఓ విజయలక్ష్మి హాస్టల్ వార్డెన్ కే శ్రీనివాస్ హాస్టల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయకుని దగ్గర 121 రూపాయలకే 121 కిలోల లడ్డు లక్కీడ్రా



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణం భగవంతరావునగర్ లోని శ్రీలక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో 121 రూపాయలకే ఒక కూఫన్ ఇచ్చి నిమజ్జనం రోజున లక్కీ డ్రా నిర్వహించి అందులో ఎవరికి డ్రాలో పేరు వస్తే వారికి 121 కిలోల లడ్డును ఉచితంగా శ్రీలక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరుగుతుందని నిర్వాకులు తెలిపారు లడ్డు లక్కీ డ్రా నిర్వహించ పడుతుంది అని శ్రీగణపతి యూత్ సభ్యులు తెలిపారు వేములవాడ పట్టణంలో ఇలాంటి వినూత్న కార్యక్రమం నిర్వహించడం మొదటిసారి అని పట్టణ ప్రజలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో భగవంత రావునగర్ యూత్ సభ్యులు వద్లూరు నరేష్ రాపెల్లి సాయికుమార్ రాజూరి వినయ్ రేగుల శ్రీకాంత్ రామకృష్ణ మరియు సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు

## కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.శోభారాణి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ మర్కల్ లోని గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామర్స్, ఎకనా మిక్స్, బాటనీ, తెలుగు, కంప్యూటర్ సైన్స్ సబ్జెక్ట్ అధ్యాపక పోస్టు ఖాళీగా ఉన్నాయని ప్రిన్సిపల్ శోభారాణి తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన మహిళ అభ్యర్థుల దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈనెల 12న గురువారం ఉదయం 10 గంటలకు డెమో ఇంటర్వ్యూ ఉంటుందన్నారు. అన్ని ఓరిజినల్ సర్టిఫికెట్స్ వెంట తెచ్చుకోవాలని ఆమె తెలిపారు.

# లోకసభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

అమెరికా దేశ రాజధాని వాషింగ్టన్ డీసీ నగరంలో ఏర్పాటు చేసిన ప్రవాస భారతీయులతో సమావేశ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత లోక్సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీని డల్లాస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో స్వాగతం పలికిన అనంతరం రాహుల్ గాంధీతో కలిసి సమావేశంలో పాల్గొన్న ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్.

# సీఎం సహాయ నిధికి రెండు లక్షల విరాళం ఇచ్చిన రాజు మడిపడిగే



నీలగిరి వార్త

వి బి జి సంస్థల వ్యవస్థాపకులు ఎం ఎం న్ సంస్థల వ్యవస్థాపకులు మడిపడిగే రాజు గుప్త ఈరోజు ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి సీఎం సహాయ నిధికి రెండు లక్షల రూపాయల చెక్కు అందించడం జరిగింది. అంతేకాకుండా తమ సంస్థ ఈనెల జరిగే తాజ్ ఫలక్నామా మీటింగ్కి రావాలని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నాయకులు రోమ్ పల్లి సంతోష్ గుప్త పలువురు ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.




# పలు అభివృద్ధి పనుల నిమిత్తం జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా బ్యూరో

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కొరకు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రామ్ గుడా, నేతాజీ నగర్, గోపనపల్లి, నల్లగండ్ల హుడా కాలనీలలో సీసీ రోడ్లు దెబ్బ తినడం వల్ల చిన్న పాటి వర్షానికి గుంతలలో నీరు నిలిచి స్థానిక ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇంచు మించు 2 కోట్ల రూపాయల విలువైన నిర్మాణ వ్యయం ప్రపోజల్స్ ను మంజూరు చేయమని కోరారు. దీనికి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకులు రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వర్టెక్స్ డెవలపర్ పై హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన బొల్లం పల్లి దామోదర్ రెడ్డి


(B.Damodar Reddy)
Vice President
Congress Committee
Sherlingampally Constituency
Rangareddy District
Ph: 9848389430

శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా బ్యూరో

శేరిలింగంపల్లి గోపన్ పల్లి విలేజ్ లోని మేళ్ళ కుంట (దేవుని కుంట) సర్వే నెంబర్ 22 లో మేళ్ళ కుంట చెరువు 16 ఎకరాల భూమిలో వర్టెక్స్ డెవలపర్ వారు కొంత భాగం కబ్జా చేసి దానిలో ఇల్లీగల్ కన్స్ట్రక్షన్ చేసినారని, అండర్ గ్రౌండ్ లో సెల్లార్ కూడా తీశారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి కాన్స్టిట్యూషన్ కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ దామోదర్ రెడ్డి ఫిర్యాదు చేశారు దీనికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ సానుకూలంగా స్పందించి తగిన సమాచారము తెప్పించుకుని తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అని దామోదర్ రెడ్డి తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్తే మా ప్రధాన లక్ష్యం

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

తుర్కయాంజల్ నీలగిరి వార్త (సెప్టెంబరు 10):

తుర్కయంజాల్ పురపాలక సంఘం పరిధిలోని తొర్రూర్ గ్రామంలో ని ప్రభుత్వ మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేయడం జరిగింది. పాఠశాల లోని మౌలిక వసతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను విద్యార్థులను, ఉపాధ్యాయులను అడగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల కొరత తరగతి గదుల నిర్మాణం విషయం పై జిల్లా విద్యాశాఖ అదికారితో ఫోన్ లో మాట్లాడటం జరిగింది. పాఠశాల పరిశుభ్రత మరియు టాయిలెట్స్ విషయం పై స్థానిక మున్సిపల్ కమీషనర్ అమరేందర్ రెడ్డి కి తగు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అనంతరం స్థానిక ఎల్లమ్మ గుడి ప్రాంగణం లోని వినాయక మండపలో ప్రత్యేక పూజలో పాల్గొని ,అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు స్వయంగా ఎమ్మెల్యే వడ్డించడం జరిగింది. కార్యక్రమంలో కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్, తొర్రూరు గ్రామ యువకులు, ఉపాధ్యాయులు,అధికారులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.








# జెపసి చైర్మన్ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను కలిసిన బి సి ఫెడరేషన్ అధ్యక్షులు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా బ్యూరో

కామారెడ్డి డిక్లరేషన్‌కు అనుగుణంగా బీసీలకు 42% రిజర్వేషన్ గురించి బిసి జన సమితి తెలంగాణ ఉద్యమ దిగ్గజం జేఏసీ చైర్మన్ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో జస్వంత్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ బేరి రామ చంద్ర యాదవ్ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు హాజరై కోదండరాంకి వినతి పత్రం సమర్పించి తమ సందేశాన్ని కూడా వినిపించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన బీసీ జన సమితి రౌండ్ టేబుల్ సమావేశం లో బిసి ప్రముఖ నాయకులు బీసీ కులాల సంఘాల నాయకులు రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరై తమ తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. మొదటగా ప్రొఫెసర్ కోదండరామ్ తమ సందేశంలో కాంగ్రెస్ పార్టీతో అలయన్స్ లో ఉన్న జన సమితి బీసీలకు 42% కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఇవ్వటానికి మేము ముఖ్యమంత్రికి తెలియజేస్తామని పేర్కొనడం జరిగింది ముఖ్యంగా జస్వంత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం త్వరలో జరగనున్న లోకల్ బాడీ ఎలక్షన్స్ సర్పంచ్ నుండి మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ వరకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రికి రౌండ్ టేబుల్ సమావేశం సాక్షిగా కోరడం జరిగింది. అదేవిధంగా రాజ్యసభ సభ్యులు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గత 40 సంవత్సరాల నుంచి బీసీల కొరకు పోరాటం చేస్తున్న ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాహుల్ గాంధీ సోనియా గాంధీ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టి కామారెడ్డి డిక్లరేషన్‌లో ఒప్పుకోవడం జరిగింది అందువల్ల 42% రిజర్వేషన్ బీసీలకు కల్పించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో కోదండరాం సార్ ద్వారా ముఖ్యమంత్రికి వినతి చేయడం జరిగింది ప్రముఖ బీసీ నాయకుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరై తమ సందేశంలో బీసీలకు 42 శాతం తప్పనిసరి రిజర్వేషన్లు కల్పించాలని ఇంతకుముందే మేము ప్రభుత్వానికి బీసీ కమిషన్కు జాతీయ బీసీ కమిషన్ కూడా వినతి పత్రాలు ఇచ్చాము. బీసీల లిస్టు హైకోర్టులో కూడా కేసు వేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్లు చెప్పిన 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని దీనికి రాహుల్ గాంధీ ప్రత్యేక శ్రద్ధతో రేవంత్ రెడ్డి ని ఆదేశిస్తే వెంటనే అమలులోకి వస్తుందని చెప్పడం జరిగింది. 2004లో కాంగ్రెస్తో పొత్తుపెట్టుకొని 2009లో తెలుగుదేశంతో పొత్తు పెట్టుకొని అదే రకంగా తెలంగాణ సాధించడం జరిగింది. అదే విధంగా మనం కూడా మన బీసీ హక్కులకు కోసం బీసీ అధికారం కోసం మనకు అధికారమే ముఖ్యం. అధికారంతో అన్ని సమస్యలు తీరుతవి. కులానికి నాలుగు సంఘాలు ఉండి మన ఐకమత్యం లేక మనలతో ఆడుకుంటున్నారు. మనల్ని వాడుకొని ఆడుకోవడం ఓడ మల్లన్న బోడ మల్లన్న లాగా తయారైంది ధనముతో కొని బీర్ బిర్యానీ లాగా డబ్బుతో ఓట్లు కొని వాళ్ల ప్రభుత్వాలు నడిపిస్తున్నారు. ఈ రిజర్వేషన్ అని ఎంగిలి మెతుకులకు మనం ఎన్నేళ్లు ఆశపడదాం 70 సంవత్సరాల స్వాతంత్రం తర్వాత కూడా ఆదివాసులు గిరిజనులు బీసీలు మైనార్టీలు అదే రకంగా గిరిజనులు పేద ప్రజానీకానికి ఎట్టి పరిస్థితుల్లో కూడా న్యాయం జరగదు న్యాయం కోసం పోరాటం విప్లవ రూపంలో చేస్తూ మనం ముందుకు వెళ్దామని పిలుపునిచ్చారు . ఈ క్రమంలో బేరి రామచంద్ర యాదవ్ తమ సందేశంలో 42% రిజర్వేషన్ తప్పక కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించాలని చెప్పి ఒక వినతి పత్రం సమర్పిస్తూ స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి మున్సిపల్ కౌన్సిలర్ చైర్మన్ కార్పొరేషన్ చైర్మన్ అన్నింటి 42% రిజర్వేషన్ ఇవ్వాలని కోరడం జరిగింది . ప్రభుత్వ సలహాదారు మీరు కాబట్టి రేవంత్ రెడ్డికి సలహాయిస్తూ 54% బీసీలకు 42% రిజర్వేషన్ సబబే. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని రౌండ్ టేబుల్ సమావేశం సాక్షిగా కోదండరాం కి తెలియజేసి మన ఐకమత్యమే మనకు బలం పోరాటం ద్వారా సాధించుకుందామని పిలుపునిచ్చారు రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించి ముఖ్యమైన మూడు పాయింట్లు కోదండరాం ద్వారా ముఖ్యమంత్రి కి పంపించడం జరిగింది.
ఒకటి. 42 శాతం రిజర్వేషన్ స్థానిక ఎన్నికల్లో కల్పించాలి
రెండు. చట సభలోను రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.మూడు. కాంగ్రెస్ అధిష్టానానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి 42 శాతం రిజర్వేషన్ గురించి తెలియపరచడం.



# యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుని పూజలు

## బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా బ్యూరో

శేర్లింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా గణనాథునికి ఘనంగా పూజలు అంకంరావు మేస్త్రి కుటుంబ సభ్యులు, శ్రీనివాస్ మేస్త్రీ కుటుంబ సభ్యులు, రవి మేస్త్రీ కుటుంబ సభ్యులు, వెంకటేష్ మేస్త్రీ కుటుంబ సభ్యులు మరియు కాలనీలో భక్తులు పెద్ద ఎత్తున పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని విఘ్నేశ్వర స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నేతాజీ కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ముందుగా గణనాథుని నిష్ఠతో పూజా కార్యక్రమాలు నిర్వహించి నిశ్చలమైన మనసుతో ఆ గణనాథుని నమస్కరించి సర్వజనులను సుఖ సంతోషాలతో హాయిగా జీవించాలని ఆ గణనాథుని ప్రార్థించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ వినాయకుని మనస్ఫూర్తిగా కొలుస్తూ తమకున్న పనులకు గల విఘ్నాలను తొలగించమని ఆ వినాయకుని ప్రార్థించి అందరూ చల్లగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో , అసోసియేషన్ సభ్యులు కే నరసింహ యాదవ్, ఉపాధ్యక్షులు రాయుడు, రవి నాయక్, సత్తెమ్మ, బుజ్జమ్మ, లాల్ రెడ్డి, మణికంఠ, యాదగిరి సాగర్, దయాకర్ సాగర్, సోమిరెడ్డి, యూత్ ప్రెసిడెంట్ డీజే భవన్, రాజు, లవణ చారి, బేరి చంద్రశేఖర్ యాదవ్, బేరి సాయికిరణ్ యాదవ్, అశోక్, సలీం, బాల్రాజ్ సాగర్, కాలనీ పెద్దలు మహిళా సోదరులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మహా గణనాథుని దర్శించుకున్నారు.



# జెఎన్‌టియులో అవధాని గరికపాటి ప్రవచనం

## ఓపికతో విన్న విద్యార్థిని, విద్యార్థులు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా బ్యూరో

జె ఎన్ టి యు యూనివర్సిటీ లో నిన్న అవధాని గరికపాటి నర్సింహా రావు ప్రవచనం వినడానికి విద్యార్థులు అనేక మంది ఎంతో ఓపిక తో నిలుచుని విన్నారు వారు విద్యార్థులు విద్యార్థులుగా ఎలా ఉండాలి ఎలా ఉండకూడదు ఎలా ఆలోచన చేయాలి అన్న విషయాన్ని వివరించారు వినాయకుడు తల్లి దండ్రులుల పట్ల ఎలా ఉన్నది తెలియచేశారు . విద్యార్థులు తమ చదువుతో పాటు అధ్యామిక విషయాలు కూడా అవగాహనా మన సంప్రదాయం పట్ల గౌరవం కలిగి ఉంటే దేశం బాగుపడుతుంది అన్నారు.విద్యార్థులు దాదాపు రెండున్న ర ఘుటలపాటు నిలుచుని వారి ప్రవచనం విన్నారు .అందుకు నర్సింహా రావు విద్యార్థులల్లో మంచి భక్తి భావన పట్ల ఆసక్తి కలగడం గొప్ప మార్పు కు సంకేతం అన్నారు .నేను జె ఎన్ టి యు కాలేజీ ఆవరణలో విద్యార్థి ని ల చేత ముగ్గు ల పోటీ నిర్వహించడం జరిగింది .విద్యార్థినులు ఎంతో ఉత్సహతో పోటీ లో పాలొగొన్నారు .చదువు తో పాటు మేము అన్ని రంగాల్లో మేము ముందు ఉంటాము అని నిరూపించుకున్నారు .ఈ పోటీలో పాలొగొన్నవారికి బహుమతులు నిర్వాహకులు అందించారు.




# అపోలో ఫార్మసీ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

## జిల్లా ఉపాధి కల్పన అధికారి షేక్ అబ్దుస్ సుభాన్

నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి

అపోలో పార్మసి ప్రైవేటు కంపెనీలు నందు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ ఒక ప్రకటన తెలిపారు.జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయము, ఐటిఐ క్యాంపస్ వికారాబాదు నందు సెప్టెంబర్ 12 గురువారం ఉదయము 10:30 గంటలకు " జాబ్ మేళా " ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.అపోలో పార్మసి ప్రైవేటు కంపెనీలో సుమారు 100 (ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్,ఫార్మసీ అసిస్టెంట్,రిటైల్ ట్రైనీ అసోసియేట్ ) పోస్టులు ఉన్నాయని వీటికి అబ్బాయిలు మాత్రమే అర్హులని ఆయన తెలిపారు. ఇట్టి ఉద్యోగానికి డ్ ఫార్మ్, బి ఫార్మ్, ఎం ఫార్మ్ (విత్ పీసీఐ,విత్‌ఔట్ పీసీఐ) ఎస్ఎస్సి , ఇంటర్మీడియట్ , డిగ్రీ తరగతి విద్యా అర్హత కలిగి ఉండాలని ఆయన అ న్నారు. ఇట్టి ఉద్యోగాలు వికారాబాద్ హైదరాబాదులోని ప్రఖ్యాత ప్రైవేటు పరిశ్రమల యజమా న్యము తమ పరిశ్రమలకు అవసరమగు సిబ్బందిని ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక చేసుకుంటారని ఆయన తెలిపారు. ఇట్టి అవకాశాన్ని నిరు ద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.



ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ద్వారా సంప్రదించవచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రతి బిజెపి కార్యకర్త కష్టపడి పనిచేస్తేనే ఫలితం దక్కుతుంది

## సభ్యత్వ నమోదు పార్టీ బలోపేతానికి పునాది

## మెదక్ బిజెపి ఎంపి రఘునందన్ రావు

## వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి

## జిల్లా కోఆర్డినేటర్ వడ్ల నందు






నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి

బూత్ స్థాయిలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని మెదక్ ఎంపి రఘునందన్ రావు పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ఒక సైనికునిలా పనిచేయాలని మెదక్ ఎంపీ స్పష్టం చేశారు. మంగళవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా సమీపంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు న్యాయవాది కోకట్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ పార్టీ బలపడేందుకు కార్యకర్తలే పునాది రాళ్లుగా నిలుస్తారని స్పష్టం చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక యజ్ఞం లా చేపట్టి పూర్తి చేయాలని మెదక్ ఎంపీ సూచించారు సభ్యత్వ నమోదుకు ఇరుగుపొరుగు బంధువులు స్నేహితులు కుల సంఘాలు మిత్ర సంఘాలను తప్పనిసరిగా కలవాలని పేరు ఆయన పేర్కొన్నారు. నిర్దిష్ట లక్ష్యాన్ని పూర్తి చేయుటకు ప్రతి కార్యకర్తను చైతన్యపరిచి అత్యధికంగా సభ్యత్వ నమోదు చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సదానంద రెడ్డి ,కోటి గారి శివరాజ్ ,కేపీ రాజు , పెద్దింటి .నవీన్ కుమార్ ,పాండు గౌడ్ ,బుస్సా శ్రీకాంత్ ,సాయి చరణ్ రెడ్డి ,తూర్పు రాజేందర్రెడ్డి ,మడపతి బసవలింగం,తదితర బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.




# ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ (పి ఏ సి )గా నియమితులైన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి అభినందనల వెల్లువ



శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా బ్యూరో

ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ (,పి ఏ సి )గా నియమితులైన శుభ సందర్భంగా శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరెకపూడి గాంధీని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ కౌన్సిలర్లు రవీందర్ రావు , మోహన్ గౌడ్ , సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు తదితరులు.

# ఎమ్మెల్యే గాంధీని సత్కరించిన అక్షయ పటేల్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా బ్యూరో

ప్రజా పద్దుల చైర్మన్‌గా నియామికమైన ఎమ్మెల్యే అరకపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి సాలువతో సత్కరించి అభినందనలు తెలియజేసిన కొండాపూర్ డివిజన్ యువజన నాయకులు అక్షయ్ పటేల్ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి కోట్ల రూపాయల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని , ప్రజల మనిషిగా శేరిలింగంపల్లి ప్రజల గుండెల్లో నిలిచిపోయిన నాయకుడిగా ఎమ్మెల్యే గాంధీ ముద్రించబడ్డారని అక్షయ పటేల్ కొనియాడారు.

# 10 నుండి 16 వరకు వరల్డ్ సూసైటుడే అవగాహనా

## మెడికల్ ఆఫీసర్. డాక్టర్ రోహిత్



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పేట్ మండలం

ఈనెల 10వ తేదీ నుండి 16వ తేదీ వరకు వరల్డ్ సూసైడ్ డే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని నవబుపెట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రోహిత్ తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోను కాకుండాఅవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.విద్యార్థులలో అవగాహన లేక చాలామంది సూసైడ్ చేసుకోవడం జరుగుతుంది కాబట్టి విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలు కొన్ని అవగాహన కార్యక్రమాలను ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.